
# ఈనాడు
## మహబూబ్‌నగర్

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు




# జన హృదయ స్పందన




ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం అక్షరయుద్ధం సాగించే పత్రికలకు జన హృదయ స్పందనే ఆయువుపట్టు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఓ కాపు కాసేందుకు ఈ స్పందనలే ఊపిరి పోసి, ఉత్సాహాన్ని అందిస్తాయి. 2017 ఏడాది మొత్తం **ఈనాడు.. మహబూబ్‌నగర్** ఎన్నో కథనాలతో ఈ బాధ్యతను శిరసా వహించింది. వచ్చిన స్పందనల్లో మచ్చుకు కొన్ని కింద పేర్కొన్నాం. బాధ్యత గల అధికారులు, నేతలు, ప్రజానీకం ఎంతో పెద్దమనసుతో స్పందించారు. అందరికీ వందనాలు. మరింత ఉత్సాహంగా 2018 ప్రయాణం ప్రారంభిద్దాం..

ఈనాడు డిజిటల్, మహబూబ్‌నగర్

**కథనం :** పరిశ్రమల భూములు అన్యాక్రాంతం
**ప్రచురణ :** సెప్టెంబరు నెల..
**స్పందన :** స్పందించిన టీఎస్‌ఐఐసీ పరిశ్రమల భూములు ఆక్రమించుకున్నవారికి నోటీసులు జారీ చేసింది. పరిశ్రమల స్థలంలో ఓ ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేశారు. వాయు కాలుష్యంతో విద్యార్థులు తరచూ వాంతులు చేసుకునేవారు. అక్కడే ఓ ఆస్పత్రి కూడా ఉండటంతో రోగులు దుర్వాసనతో బాధలు పడేవారు. రాయితీపై వచ్చిన పరిశ్రమల భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి ఇలా వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్థలాల విలువ సుమారు రూ.10 కోట్లకు పైగా ఉంటుంది. 'ఈనాడు' కథనంతో పాఠశాలను, ఆస్పత్రిని అక్కడి నుంచి తరలించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**కథనం :** మరమ్మతులకు పడని ముందడుగు
**ప్రచురణ :** అక్టోబరు..
**స్పందన :** ఉమ్మడి జిల్లాలోని 12 ఐడీసీ పథకాల ద్వారా 81 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు




అందించాల్సి ఉంది. చాలాచోట్ల మోటర్లు, పంపులు పనిచేయడం లేదు. వీటికి మరమ్మతులు చేయాలి. ఇందుకోసం ఐడీసీ రూ.12.50 కోట్లు విడుదల చేసింది. పనులు చేయడానికి గుత్తేదారు ముందుకు రాకపోవడంతో ఆయకట్టుకు నీళ్లు అందడం లేదు. 'ఈనాడు' కథనంతో అధికారులు మరో గుత్తేదారుకు పనులను అప్పగించారు. ఈ యాసంగి సాగుకు రైతులకు నీళ్లు అందే అవకాశాలు ఉన్నాయి.

**కథనం :** రూ.5 కోట్ల జాగాకు ఎసరు
**ప్రచురణ :** అక్టోబరు..
**స్పందన :** మహబూబ్‌నగర్ పట్టణ ప్రముఖులు కొందరు సుమారు ఎకరం మేర పురపాలిక జాగాకు




ప్రహరీని ఏర్పాటు చేసుకున్నారు. క్రమంగా ఆ స్థలం ఇతరులకు అమ్మకానికి పెట్టారు. దీని విలువ మార్కెటులో రూ.5 కోట్ల వరకు ఉంటుంది. అది పురపాలిక స్థలమని ఆధారాలతో 'ఈనాడు' కథనం వెలుగులోకి తీసుకొచ్చింది. గత్యంతరం లేక అధికారులు ప్రహరీని కూల్చారు. తద్వారా రూ.5 కోట్ల

..మిగతా 3లో

# నిర్లక్ష్యపు కోత.. ఆరోగ్యానికి వాత

- జంతు వధశాలలపై పర్యవేక్షణ కరవు
- పశువైద్యుడి ధ్రువీకరణ లేకుండానే మాంసం విక్రయాలు
- నేలపైనే వధించి శుద్ధీకరణ

న్యూస్‌టుడే, నారాయణపేట


వధించిన గొర్రెపిల్ల నుంచి అక్కడే మాంసాన్ని తీస్తున్న వ్యాపారి

**వం**టకాలలో మాంసాహారానిది ఓ ప్రత్యేకత.. కాని మనం తింటున్న మాంసం మంచిదేనా ? అని ఒక్కసారి ఆలోచిస్తే సమాధానం టక్కున చెప్పేవాళ్లు ఎవరూ ఉండరు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహారమే ప్రధానం. శాకాహారంలో తీసుకునే జాగ్రత్తలతో పాటు మాంసాహారంలోనూ అంతకంటే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. జిల్లాలోని మూడు పురపాలికల్లో వారానికోసారి మాంసాహారం తీసుకునే వారి సంఖ్య జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్నారు. కాని ఆయా పురపాలికల్లో మాంసం నాణ్యతను పరీక్షించేందుకు పశువైద్యులు అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఎక్కడ పడితే అక్కడ నేలపైనే గొర్రెలు, మేకలను వధించి మాంసం విక్రయిస్తున్నారు.

నిబంధనల ప్రకారం ఏ జంతువును నేలపైన కోయరాదు. కోశాక నేలపైన ఉంచరాదు. అలా చేయడం వల్ల మాంసంలో బ్యాక్టీరియా చేరుతుంది. అలాంటి మాంసాన్ని తినడం వల్ల విరేచనాలు, ఇతర రుగ్మతలు కలిగి మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పశువైద్యులు పేర్కొంటున్నారు.

**ఒకరోజు ముందే.. :** జంతువధ చట్టం ప్రకారం ఏ జంతువునైనా నేలపై కోయరాదు.. ఏదైనా జంతువును (గొర్రె, మేక, కోడి) పశువైద్యుడు పరీక్షించిన తర్వాతే కోయాలి. ముఖ్యంగా మాంసం వ్యాపారులు ఆదివారం వధించే గొర్రెలు, మేకలను శనివారం

..మిగతా 3లో




ప్రయాణానికి మరింత భద్రత 7లో..

ఫోర్ల జోరు.. సిక్సర్ల హోరు 15లో..

# EENADU CLASSIFIEDS

## AGRIBUSINESS

**2 Years** old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

**సిరులు కురిపించే** శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

## POULTRY

**నిన్నటిరోజు NECC,** హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 345/- చిల్లర ధర రూ॥ 4.05 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 44/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

## AUTOMOTIVE

## VEHICLES FOR SALE

**2017** NEW **ASHOK** Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

**Value Cars:** All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

**School Bus** For sale Model 2006 Seat Capacity-26, Swaraz mazda Wanaparthy 9160018292, 9246853913.

**New Bharath** Auto consultants. MBNR Fortuner 11,14 XUV 2012 Innova 06,14,15 Ertiga 2013 Tavera 06,12 Dzire 2012,14 Bolero SLX 2013 Alto 09,12 Vista LS 14,16 Accent 2009 ECO 2015 Alto 800 2014 Verna 2011 Indica 2006 Fiatpalio 2008 Maruthi 800, 2005 Tata Nano 2012 Ambassador 2012 Eon 2015 Cont: 9885736990, 08542-271990.

## BUSINESS SERVICES

**పేపర్ ప్లేట్స్** బిజినెస్ ద్వారా నెలకు 20 వేలు ఆదాయం. బైబ్యాక్ అగ్రిమెంట్. సంప్ర॥ 72860 12937.

## WANTED DEALERS/AGENTS

**జిల్లావారిగా డోర్** టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

## BUSINESS OFFER

**LED Lights** తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

## EDUCATION

**TTC అడ్మిషన్** 2016-18 సం॥ సంబంధించి TTC కోర్సు కర్నూల్ నందు Govt ఫీజుకే చివరి అవకాశం సంప్ర: 8074082007.

## DISTANCE EDUCATION

**Guidence for** 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

## JOB TRAINING

**మన తెలంగాణ** ప్రభుత్వ ప్రకటన మేరకు రాబోవు కాలంలో మంచి ఉద్యోగ అవకాశాలు కలిగిన గ్రేడ్-3 సి.ఎల్.ఐ.ఎస్.సి (CLISC) కోర్సు చేయుటకు చివరి తేది 09.01.2018 ఇంటర్ మీడియట్ అపై, విద్యార్హతలు కలిగిన వారు అర్హులు వివరాలకు డైరెక్టర్ జ్ఞానసాయి ఇనిస్టిట్యూట్, జడ్చర్ల Cell: 9849336556.

## PROFESSIONAL SERVIES

## ASTROLOGY

**క్రొత్త ఇంటి** ప్లానులు/ వాస్తు మార్పులు 100% వాస్తుతో ఇవ్వగల ఏకైక ప్లానర్ NVS ప్రకాష్ (గౌరు తిరుపతిరెడ్డి గారి శిష్యుడు) - నేనిచ్చిన ప్లానును మీ స్నేహితులకు, బంధువులకు చూపించండి. ఒక్క వాస్తు తప్పు చూపిస్తే మీ ఫీజుకి డబుల్ అమౌంట్ ఇస్తాను. 7702013145

## PEOPLE CARE

## OLD AGE HOME

**మీ ఇంటివద్ద** వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

## REAL ESTATE

## FLAT FOR SALE

**యం.నగర్ టౌన్** వెంకటేశ్వర కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 80% హౌసింగ్ లోన్ ఫెసిలిటి కలదు. సంప్ర: 7013510429, 8464910162.

**నవ్యాంధ్ర రాజధాని** అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

## LAND FOR SALE

**134 ఎకరాల** పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

## PLOT FOR SALE

**ప్లాట్లు ప్లాట్లు** జడ్చర్లకు అతిదగ్గరలో Hyd హైవేకు మరియు SEZకు సమీపంలో D.T.C.P. అప్రూవల్ కల్గిన ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో 165, 200, 400 గజాలు గల ప్లాట్లు తక్కువ ధరలో కలవు. & అలంపూర్ చౌరస్తా నందు 2.75 సెంట్లు గల ప్లాట్లు నెలసారి కంతులతో కలవు. 80746 66099, 99899 96221.

**Shamshabad, Shadnagar,** HMDA & DTCP Plots, Nr.Kisannagar, L.P.No: 159/2017/H1, Spot Registration & Bank Loan ✆ 7287807376 / 9849326820

**Ibrahimpatnam HMDA** Approved Plots Near To BDL @ 6800 Per Sq.yd Gated Community with Club House, Swimming Pool. GHARR ✆ 9989933005

**భూత్పూర్ MRO** ఆఫీస్‌లో మీసేవ ప్రక్కన మెయిన్ రోడ్ ఫెసింగ్ కలిగి ఉన్న 500 Sq yds గల ప్లాటు అమ్మకానికి కలదు, Cont: 9966285440, 9000477616.

**భగీరథ కాలనీ** ఎదురుగా JPNES కాలేజీ ముందు W/F గల 200 గ॥లు (36'x50) ప్లాట్లు అమ్మబడును, 30' రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కలదు, Cell: 9182812121, 8639844031.

**శ్రీశైలంహైవే, ఫార్మాసిటికి** దగ్గర, ఆమన్‌గల్‌కి దగ్గరలో హైవే ఫేసింగ్ వెంచర్‌లో మలబార్, వేప మొక్కలతో, DTCP లే అవుట్, ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరకు కలవు. MR INFRA ✆ 9885003455

**హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్,** హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

**బెంగళూరు హైవే** షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

**పాన్‌గల్ రోడ్** న్యూగాయత్రి నగర్ మెయిన్ రోడ్ దగ్గర East face Size= 30x40=133 గజాలు West face 30x45=150 గజాలు నో బ్రోకర్స్ డైరెక్ట్ ఓనర్ సంప్ర: 8106369800.

## PROPERTY FOR SALE

**Commercial Property** For Sale G+1 300 Sqyds Clear Title at Market Mahaboobnagar Contact: 9652814755/ 9885303633

## TOLET

**నారాయణపేట మనోహర్/** మహేశ్వరి థియోటర్స్ కాంప్లెక్స్‌లో Shops అద్దెకు ఇవ్వబడును, To-Let సంప్ర: 9705368414, 9440872876.

## JOBS

**వికలాంగులకు మాత్రమే.** రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి @ grow Dr.Reddy Foundation AGE: 18 - 35y, Qly: Min SSC, సికింద్రాబాద్ ✆ 9177787042/ 9000714503

**Required P.R.O.'s** for Admissions in D.Ed. (T.T.C) U.M. SLS College of Education, Kurnool. & Sree Sai College of Education, Nandikotkur, Kurnool (Dt.) Contact: 98486 03082.

**హైదరాబాద్ వృద్ధాశ్రమంలో** 24 గం॥ పని చేయుటకు ఆయాలు, అటెండర్లు 20 నుండి 50 సం॥రాల వయస్సు గల ఆడ/మగవారు కావలెను. జీ॥ 9-10 వేలు. ✆ 9603571029/ 8143071029

**గవర్నమెంట్ స్కూల్** నందు విద్యార్థులకు టై, బెల్ట్ లను మార్కెటింగ్ చేయుటకు సొంత బైక్ కలిగిన యువతీ యువకులు మండలాల వారీగా కావలెను, Salary 20000+ కమీషన్ ఇవ్వబడును, Cont: 9959422823.

**రామకృష్ణ ఓల్డేజ్‌హోం** హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

**డ్రైవర్లు కావలెను.** హైదరాబాద్‌లో పనిచేయుటకు అనుభవంగల కారు డ్రైవర్లు కావలెను. ✆ 9348484859/ 9391842630

**ప్రముఖ సర్వేసంస్థలో** 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

**హైదరాబాద్‌లోని ఒక** చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

**Avanthi Lodge** మ.నగర్ నందు పనిచేయుటకు Receptionist Accounting Clerk, Supervisor కావలెను, సంప్ర: 9705368414, 9440872876.

**Avanthi Lodge** మ.నగర్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ (Room boys), బాత్‌రూమ్ క్లీనర్స్ (Bath Room Cleaners) కావలెను, సంప్ర: 9440872876.

**సుశృత హాస్పిటల్‌లో** పనిచేయుటకు అనుభవం కలిగిన Lab Technician కావలెను, కావలసిన వారు సంప్రదించండి. Cell: 9966611090.

**8,9,10 తరగతులకు** జీవశాస్త్రము హింది బోధించుటకు అనుభవం కల్గిన ఉపాధ్యాయులు కావలెను, శ్రీ బాలాజీ హైస్కూల్ T/M రవీంద్రనగర్, మ.నగర్ Cell: 9059532264, 7386774300.

**ఆయా, వార్డ్‌బాయ్స్,** ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

**Samsung Srevice** సెంటర్ న్యూటౌన్ మ.నగర్ నందు డాటా ఎంట్రీ రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు కంప్యూటర్ నాలేడ్జ్ ఇంగ్లీష్ తెలిసిన లోకల్ అభ్యర్థులు కావలెను, సంప్ర: 9491057758.

**Plots For** sale Jadcherla new bus stand to MBNR road near Housing board lowest rate 150 yds 300000 Lacks and 200 yds 400000 Lacks only few Plots 4 link Documents hariup Agent also Cont: 9573249343.

**జడ్చర్ల నుండి** యం.నగర్ వెళ్ళేదారిలో 2km దూరంలో శంకరాయపల్లి రోడ్‌నందు తూర్పు, పడమర దిక్కుకుగల 15 ప్లాట్లు (150గ.) 33 ఫీట్లరోడ్ గజము 2వేల చొప్పున అమ్మకానికి కలవు, ఆసక్తిగలవారు సంప్ర: Ramu, 9573249343.

**మహబూబ్‌నగర్ పట్టణంలో** ఐడియా డిస్ట్రీబ్యూటర్ వద్ద పనిచేయుటకు సేల్స్ మెన్స్/ ప్రమోటర్స్ కావలెను, జీతం 5000 నుండి 10000 వరకు సంపాదించుకునే అవకాశం సంప్ర: 9603363319.

## MARKETING / SALES

**సేల్స్ ఏజెంట్స్** కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

## MEDICAL

**Wanted M.S.** Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

## HEALTH CARE

## AYURVEDIC

**నడుంనొప్పి, మెడనొప్పి,** మోకాళ్ళనొప్పి నరాల వ్యాధులకు ఇతర అన్ని రకాల వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స శ్రీ సంజీవిని ఆయుర్వేదం Opp: ఆంధ్రాబ్యాంక్, పద్మావతి కాలనీ, మం.నగర్, సెల్: 9440351293.

## UNANI

**పురుషుల బలహీనతలు** లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

## GASTROENTEROLOGY

**డా॥ M.D.జిలాని,** M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

## SKIN

**డా॥ ఎస్.కొండారెడ్డి,** M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd), క్లినిక్. అపోలో ల్యాబ్ దగ్గర, NRపేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV ఎయిడ్స్, సెక్స్ సమస్యలు చూడబడును. 08518 - 228666, 89787 66142.

## SECURITY GUARDS

**మ.నగర్, బాలానగర్,** జడ్చర్ల, జానంపేట, షాద్‌నగర్, ప్రైవేట్ కంపెనీల్లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను, జీతం 7 నుండి 8 వేలు ప్రీరాం P.F, ESI సౌకర్యం కలదు, సంప్ర: 9703434901, 9440702330.

**జడ్చర్ల, ముప్పిరెడ్డిపల్లిలో** పనిచేయుటకు అనుభవం కల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥డ్యూటీ. జీతం: 7,500/- ✆ 9010906222/ 9010906111/ 040- 65555711.



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదా రులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.




నృత్యం చేస్తున్న విద్యార్థులు

# క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా గుర్తింపు

**అలంపూర్, న్యూస్‌టుడే :** అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో శనివారం వింటర్ ఫెస్ట్ వేడుకలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హృదయరాజు, సర్పంచి జయరాముడు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యతో పాటు ప్రతి విద్యార్థికి దేశ సంస్కృతిపై అవగాహన అవసరమన్నారు. సభ్యత, క్రమశిక్షణతో విద్యార్థులు అలవరుచుకుంటే ఉత్తమ పౌరులుగా గుర్తింపుపొందుతారన్నారు. విద్యార్థి దశ నుంచి దృష్టి సారిస్తే సాధించలేనిదంటూ ఉండదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. 2017కు వీడ్కోలు.. 2018కి స్వాగతం చెబుతూ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాల సంస్కృతి వైభవాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ రవిప్రకాష్, హెచ్‌ఎం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 2019లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

## శక్తి యాప్ రాష్ట్ర ఇన్‌ఛార్జి పద్మావతి రెడ్డి



జోగులాంబ ఆలయంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు

**అలంపూర్, న్యూస్‌టుడే :** 2019లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి సతీమణి, కోదాడ ఎమ్మెల్యే, శక్తి యాప్ రాష్ట్ర ఇన్‌ఛార్జి పద్మావతిరెడ్డి అన్నారు. అయిదో శక్తిపీఠమైన జోగులాంబ దక్షిణకాశీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం పద్మావతి రెడ్డి, ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రథమంగా స్వామి వారికి అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తరువాత పురావస్తు శాఖతో మాట్లాడి జోగులాంబ అమ్మవారి ఆలయాభివృద్ధి చేపడతామన్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఆలయాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు. రాష్ట్రంలో 31 రిజర్వేషన్ స్థానాల్లో శక్తి యాప్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శక్తి యాప్ ద్వారా నేరుగా పార్టీ అధినేత రాహుల్‌గాంధీతో మాట్లాడే అవకాశం ఉంటుందని, పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యకలాపాల సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తుందన్నారు. పుష్కరాల సమయంలో అలంపూర్‌కు వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆరోపించారు. వంద పడకల ఆస్పత్రి, అలంపూర్ ఆలయాల అభివృద్ధి, రోడ్లకు నిధులు, వరద బాధితుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. వారి వెంట మానవపాడు ఎంపీపీ జయమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మినారాయణరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్యామ్, సదానందమూర్తి, రామకృష్ణ, రాము, రుక్మిద్దిన్, శివకుమార్, పుల్లేందర్, సుదర్శరెడ్డి, చాంద్‌బాషా, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ క్వింటా రూ.4,689



మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ రాశులు

**మదనాపురం, న్యూస్‌టుడే :** వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగ క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ మార్కెట్‌కు శనివారం రైతులు 228 క్వింటాళ్ల వేరుశనగ తీసుకొచ్చినట్లు మార్కెట్ పర్యవేక్షుడు విజయచందర్ తెలిపారు. క్వింటా గరిష్ఠంగా రూ. 4,689 కనిష్ఠంగా రూ. 2,626 ధర లభించిందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ సిబ్బంది రాములు, మహ్మద్, రైతులు పాల్గొన్నారు.

# జన హృదయ స్పందన

(మొదటిపేజీ తరవాయి) ప్రభుత్వ ఆస్తిని కాపాడినట్లు అయ్యింది.

**కథనం :** కాగ్ కాదన్నా.. కబ్జా
**ప్రచురణ :** అక్టోబరు..

**స్పందన :** రెవెన్యూ అధికారులు స్పందించి జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్‌లోని పెద్దచెరువు శిఖంలో ఉన్న కట్టడాలను కూల్చివేశారు. పెద్ద చెరువు కబ్జాలపై కాగ్ కూడా అక్షింతలు వేసిన నేపథ్యంలో చెరువు ఆక్రమణలపై ఆధార సహితంగా ఇచ్చిన కథన పరంపరలో ఇదీ ఒకటి. స్పందించిన రెవెన్యూ అధికారులు చెరువుకు సంబంధించిన 500 గజాల ప్లాటులో కట్టిన పునాదులను తొలగించారు. 200 గజాల షెడ్డును నేల మట్టం చేశారు. ఎకరాకు పైబడి స్థలాన్ని ఆక్రమించుకొని ప్రహారీ కట్టగా.. దాన్ని నేలమట్టం చేశారు. దీని విలువ బహిరంగ మార్కెటులో సుమారు రూ.3 కోట్లకు పైగానే ఉంటుంది.

**కథనం :** అటవీ భూమి కబ్జా
**ప్రచురణ :** అక్టోబరు..

**స్పందన :** మహబూబ్‌నగర్ శివారులోని అప్పన్నపల్లిలో అటవీభూమికి సంబంధించిన అర ఎకరం స్థలాన్ని అధికార పార్టీకి చెందిన ఓ నేత కబ్జా చేశారు. దీని విలువ మార్కెటులో రూ. 3 కోట్లు ఉంటుంది. ఆధారాలతో కథనం ప్రచురించగా.. అటవీశాఖ అధికారులు ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అటవీ సరిహద్దులను గుర్తించి, మిగతా అటవీ స్థలాలపైనా దృష్టి సారించారు.

**కథనం :** పిల్లలమర్రి చెట్టుకు చెదలు
**ప్రచురణ :** అక్టోబరు..

**స్పందన :** రాష్ట్రంలో గుర్తింపు పొందిన చారిత్రక మహావృక్షం పిల్లలమర్రికి చెదలు, తెగుళ్లు పట్టిన విషయాన్ని 'ఈనాడు' ప్రధానసంచిక ద్వారా వెలుగులోకి తెచ్చింది. వందల సంవత్సరాల కిందటి ఈ చెట్టు ఊడలు ఏ విధంగా దెబ్బతిన్నాయో చూపించాం. జిల్లా కలెక్టరు, అటవీ, ఉద్యానశాఖల అధికారులు స్పందించి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నారు. చెట్టుకు రసాయనాలు పూయించి.. సంరక్షణ పేరిట మూణ్నెల్లు సందర్శకుల రాకను రద్దు చేశారు.

**కథనం :** చెరువును చెరబట్టారు! (విలువ రూ.10 కోట్లు) **ప్రచురణ :** నవంబరు..

**స్పందన :** మహబూబ్‌నగర్ శివారులో 53.18 ఎకరాల్లో ఉన్న పాలకొండ చెరువును కబ్జా చేసి ప్లాట్లు వేశారు. కడీలు కూడా నాటుకున్నారు. దాదాపు సగం చెరువును ఆక్రమించుకున్నారు. చెరువు వెంబడే బైపాస్ రోడ్డు వస్తుంది. దీంతో స్థిరాస్తి వ్యాపారులు చెరువును 100, 150, 200 గజాల చొప్పున ప్లాట్లు వేసి అమ్మారు. ఆ స్థలంలో ఇళ్లు కూడా కట్టుకున్నారు. ఆక్రమించుకున్న స్థలం విలువ సుమారు రూ.10 కోట్లకు పైగానే ఉంటుంది. దీనిపై ఆధారాలతో కథనం ఇవ్వగా.. అధికారులు మేల్కొని సిబ్బందికి మెమోలు, కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు. నీటిపారుదలశాఖ చెరువు ఎఫ్‌టీఎల్ (సహజ విస్తరణ) గుర్తించి పరిరక్షణ చర్యలు తీసుకుంది.

**కథనం :** విత్తన మాయ **ప్రచురణ :** సెప్టెంబరు

**స్పందన :** 'ఈనాడు' ప్రధాన సంచిక మొదటి పేజీలో ప్రచురితమైన ఈ కథనం కలకలం రేపింది. పప్పుసెనగ, వేరుసెనగ విత్తనోత్పత్తి పేరిట పలు కంపెనీలు నకిలీ విత్తనాలను అధికారుల ధ్రువీకరణ పేరుతో మార్కెట్‌లోకి తీసుకొచ్చేవి. రూ.వందల కోట్ల వ్యాపారమిది. 'ఈనాడు' కథనంతో స్పందించిన అధికారులు నకిలీ వ్యాపారాలకు అడ్డుకట్ట వేశారు.

**కథనం :** ఆకృతి లోపం.. నెట్టెంపాడు కాల్వకు శాపం **ప్రచురణ :** సెప్టెంబరు

**స్పందన :** 'ఈనాడు'లో కథనం రావటంతో నెట్టెంపాడు కాల్వ ఆకృతి మార్పు కోసం రూ.6.2 కోట్లు మంజూరయ్యాయి. ఇదే నెలలో నెట్టెంపాడు పంపులకు పొంచి ఉన్న ముప్పు అంటూ మరో కథనం రావటంతో అప్రోచ్ ఛానల్ గేట్లను అమర్చటం కోసం నిర్మాణపనులు మొదలుపెట్టారు.

**కథనం :** అడ్డగోలు ఆక్రమణలు **ప్రచురణ :** డిసెంబర్

**స్పందన :** అయిజ నగర పంచాయతీ పరిధిలో నాలాలను, రోడ్లను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు చేపట్టారు. సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఈ అక్రమ భవనాలు విస్తరించి ఉన్నాయి. నగర పంచాయతీలో ఏళ్ల తరబడి సాగిన ఈ అక్రమాలపై 'ఈనాడు' కథనంతో స్పందించిన నగర పంచాయతీ అధికారులు పోలీసుల సాయంతో సుమారు 300 అక్రమ కట్టడాలను కూల్చివేశారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ నగర పంచాయతీ అధికారులు, పోలీసులు చక్కగా స్పందించి రోడ్లను వెడల్పు చేశారు.

**కథనం :** బాలామృతం పశువులపాలు **ప్రచురణ :** డిసెంబర్

**స్పందన :** ఉమ్మడి జిల్లా పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న బాలామృతం పశువులపాలు అవుతున్న వైనాన్ని డిసెంబరు మాసంలో 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. లక్షల రూపాయల విలువచేసే పౌష్టికాహార ప్యాకెట్లను పశువులకు దాణాగా అందిస్తున్న వైనాన్ని సచిత్రంగా ఇచ్చాం. స్పందించిన ఐసీడీఎస్ అధికారులు ఉమ్మడి జిల్లా పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బాలామృతం నిల్వలు, వినియోగాన్ని తనిఖీ చేసి.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ప్రజలకు బాలామృతం విలువను వివరించి అవగాహన కల్పించారు.

**కథనం :** తుంపర పరికరాలపై కనిపించని స్పష్టత
**ప్రచురణ :** జులై..

**స్పందన :** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీడీలు కట్టినా కోటా పూర్తయిందని పరికరాలు ఇవ్వని రైతులకు మంత్రి ఆదేశాలతో పరికరాలు మంజూరయ్యాయి. జిల్లా కోటా కూడా పెంచారు. తుంపర పరికరాలపై వరుసగా ఇచ్చిన కథనాలకు జిల్లా కలెక్టరు, యంత్రాంగం స్పందించారు. పరికరాల పంపిణీని వేగవంతం చేశారు. అదనపు మంజూరుతో కొత్త రైతులు కూడా లబ్ధి పొందారు.

**కథనం :** ఏడాది గడచినా పనులు పూర్తి కాలే.. **ప్రచురణ :** అక్టోబరు..

**స్పందన :** రూ.కోట్ల విలువచేసే రహదారి నిర్మాణపనులు నిలిచిపోయాయని వచ్చిన కథనానికి రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి రూ.20 కోట్ల విలువచేసే కల్వకుర్తి - నాగర్‌కర్నూల్, మరో మార్గంలో రూ.27 కోట్ల విలువచేసే తెలకపల్లి - లింగాల ప్రధానరోడ్డు వెడల్పు, నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం ఈ పనులు జోరుగా సాగుతున్నాయి. త్వరలో ఈ రోడ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. నెలల తరబడి నిలిచిపోయిన పనులకు మోక్షం లభించింది.

**కథనం :** కృష్ణా తీరాన కాసుల వేట **ప్రచురణ :** నవంబరు..

**స్పందన :** నాగర్‌కర్నూలు జిల్లాలో నిషేధిత వలలతో సాగుతున చేపల వేటపై ఇచ్చిన కథనానికి జిల్లా కలెక్టరు, ఎస్పీ, మంత్రి స్పందించారు. అయిదుగురిపై కేసు నమోదు చేశారు. రూ.లక్షల విలువచేసే చేపల వలలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా జరిగే చేపల వ్యాపారానికి అధికారులు అడ్డుకట్ట వేశారు. చేపలను అక్రమంగా వేటాడేవారి కట్టడికి ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశారు.

**కథనం :** వర్షపునీరు నిల్చి మినీ స్టేడియంలో ఇబ్బందులు
**ప్రచురణ :** అక్టోబరు

**స్పందన :** వనపర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో వర్షం పడితే పట్టణంలోని వరదనీరంతా వచ్చి చేరేది. దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. చాలామంది ఆటలాడటం మానేశారు. స్టేడియం దుస్థితిపై 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి స్థానిక ఎమ్మెల్యే చిన్నారెడ్డి స్పందించారు. రూ.2 లక్షలు మంజూరు చేసి స్టేడియం మరమ్మతులు చేపట్టారు. ఇపుడు క్రీడాకారులు మునుపటిలాగే ఆటలాడుకుంటున్నారు.

**కథనం :** మూతపడ్డ అర్బన్ హెల్త్ సెంటర్లు
**ప్రచురణ :** అక్టోబరు

**స్పందన :** వనపర్తి పట్టణంలోని రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు సిబ్బంది సమస్యతో మూసివేశారు. దీంతో శివారు కాలనీల ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. నిత్యం గ్రామాల నుంచి అర్బన్ హెల్త్ సెంటర్లకు చికిత్స కోసం వచ్చేవారు కేంద్రాలు మూతపడి ఇబ్బంది పడేవారు. ఈ పరిస్థితులపై వరుసగా ఇచ్చిన కథనాలతో జిల్లా కలెక్టరు స్పందించారు. వెంటనే అర్బన్ హెల్త్ సెంటర్లను తెరిపించి రోగులకు అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించారు.

## న్యాయస్థానం మొట్టితే కానీ స్పందించరా? : కాంగ్రెస్

**పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ పురపాలక కమిషనర్‌ను మొదట భుజాన ఎత్తుకొని ఇపుడు హైకోర్టు సీరియస్‌గా తీసుకోవడంతో ఆయన్ను సరెండర్ చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం విడ్డూరమని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. శనివారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు పురపాలిక కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి, 39వ వార్డు కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్ విలేకరులతో మాట్లాడారు. అయిజ నగర పంచాయతీలో జరిగిన అవినీతిపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మహబూబ్‌నగర్ కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌ను తక్షణమే తప్పించాలని, మహబూబ్‌నగర్ పురపాలికలోనూ రూ.కోట్లలో అవినీతి జరిగిందని తాము గత కొన్నాళ్లుగా అధికారులకు, పాలకులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నామని, పురపాలక కౌన్సిల్‌లో అధికారంలో ఉన్నవారు మాత్రం ఆయన్ను వెనకేసుకు వచ్చారన్నారు. గురువారం హైకోర్టు న్యాయమూర్తి ఆగ్రహంతో హడావుడిగా కమిషనర్‌ను సరెండర్ చేయాలంటూ కలెక్టర్ వద్దకు ఉరుకులు పరుగులు పెట్టారని విమర్శించారు. ఇంత జరిగినా కమిషనర్ ఇంకా విధుల్లోనే కొనసాగుతున్నారని, ఆయన్ను తక్షణమే సరెండర్ చేయకుంటే రికార్డులు తారుమారు అయ్యే ప్రమాదముందని రవికిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

### విలీన గ్రామాల్లో అక్రమ వెంచర్లు

పురపాలిక పరిధిలోని విలీన గ్రామాల్లో ముఖ్యంగా ఏనుగొండ, అప్పన్నపల్లి పరిధిలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నా పురపాలక ప్రణాళిక విభాగం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లు రవికిషన్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ వాపోయారు. గ్రామ పంచాయతీ సర్పంచుల సంతకాలు ఫోర్జరీ చేసి పాత చలాన్లతో లేవుట్లు అప్రూవల్ చేసుకొని వెంచర్లు తయారు చేస్తున్నారని ఆరోపించారు. డీటీసీపీ అనుమతి లేకుండానే పాత తేదీలతో వెంచర్లు తయారు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని, ఈ వ్యవహారాన్ని స్వయంగా ఓ మంత్రి సతీమణి నడుపుతున్నారని పేర్కొన్నారు.

# నిర్లక్ష్యపు కోత.. ఆరోగ్యానికి వాత



పేట సింగారం మలుపు రహదారి పక్కన గొర్రె పిల్లను బహిరంగా వధిస్తున్న దృశ్యాలు

(మొదటిపేజీ తరవాయి) సాయంత్రమే సమీపంలోని పశువైద్యుడి వద్దకెళ్లి పరీక్షలు నిర్వహింపజేయాలి. వైద్యుడు ఆ జంతువును పరీక్షించి కోయవచ్చని ధ్రువీకరించిన తర్వాతే జంతువధశాలలోనే దానిని కోయాలి. గొర్రె, మేకలను వధించిన తర్వాత మళ్లీ వధించిన జంతువు మాంసం నాణ్యతను పరీక్షించి ముద్ర వేయాల్సి ఉంటుంది. అలా పశువైద్యుడు ముద్ర వేసిన మాంసాన్ని మాత్రమే భుజించాలి. కాని జిల్లాలోని పురపాలికల్లోనే కాదు ఏ ఒక్క గ్రామంలో ఈ నిబంధనలు అమలు కావడం లేదు.

### పరిస్థితి ఇలా..

ముఖ్యంగా జిల్లా కేంద్ర పురపాలికల్లోని జంతువధశాల చిన్నదర్పల్లి మార్గంలో శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం మాంసం వ్యాపారులు ఎక్కడ పడితే అక్కడ గొర్రెలు, మేకలను వధించి మాంసం విక్రయిస్తున్నారు. ఇక బాదేపల్లిలో జంతువధశాల అందుబాటులో ఉన్నా మాంసం వ్యాపారులు మాత్రం అడపాదడపా తప్పితే ఎక్కడ పడితే అక్కడే గొర్రెలు, మేకలను వధిస్తున్నారు. నారాయణపేట పురపాలికలోనూ పేరుకే వధశాల ఉంది. కేవలం వధశాల సమీపంలోని మాంసం మార్కెట్లో విక్రయాలు జరిపే వ్యాపారులు మాత్రమే వధశాలలో వధిస్తుంటారు. అది కూడా ఆదివారం రోజు వధశాలలో, మిగతా రోజుల్లో మాంసం మార్కెట్లోనే నేలపై గొర్రెపిల్లలను వధించి వాటి మాంసాన్ని గంటల కొద్ది అపరిశుభ్రత మధ్య నిల్వ చేసి విక్రయిస్తుంటారు. నారాయణపేట పట్టణ శివారులోని సింగారం చౌరస్తాలో డజను సంఖ్యలో మాంసం దుకాణాలు వెలిశాయి.

### బడ్జెట్ కేటాయింపులు లేక

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వధశాలలో జంతువులను పరీక్షించడానికి పశువైద్యులకు కొంత రుసుంను పురపాలికలకు కేటాయిస్తారు. కాని కొన్నేళ్ల కిందట పశువైద్యులకు పురపాలికల ద్వారా రావాల్సిన రుసుం బడ్జెట్ నిలిచిపోయింది. దీంతో జంతువధశాలల్లో పశువైద్యులు పరీక్షలు నిర్వహించడానికి నిరాకరిస్తున్నారు. మాంసం నాణ్యతను పరీక్షించే పశువైద్యుల ధ్రువీకరణ లేకుండా జిల్లాలోని మహబూబ్‌నగర్, బాదేపల్లి, నారాయణపేట పురపాలికల్లో జంతువధలు యథేచ్ఛగా కొనసాగుతుంటే ఇక జిల్లాలోని 468 గ్రామ పంచాయతీల్లో జంతువుల వధ, మాంసం నాణ్యత పరీక్షల పరిస్థితి ఏమిటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

| పురపాలిక | జంతువధశాల కోసం మంజూరైన నిధులు |
|---|---|
| మహబూబ్‌నగర్ | - రూ. 6 కోట్లు ( వధశాల నిర్మాణానికి టెండర్లు పిలిచారు) |
| నారాయణపేట | - రూ. 25 లక్షలు ( ఇంకా టెండర్ దశలోనే ఉంది) |
| బాదేపల్లి | - రూ. 25 లక్షలు( టెండర్లు పూర్తయ్యాయి). |

### ఆహారకల్తీని పర్యవేక్షించే అధికారుల పోస్టులు, ఖాళీల వివరాలు

| పురపాలిక | పోస్టులుమంజూరు | భర్తీ | ఖాళీగా ఉన్నవి |
|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2 శానిటరీ ఇన్‌స్పెక్టర్లు | 1 | 1 |
| మహబూబ్‌నగర్ | 2 హెల్త్ అసిస్టెంట్లు | 1 | 1 |
| నారాయణపేట | 1 శానిటరీ ఇన్‌స్పెక్టర్ | 0 | 1 |
| నారాయణపేట | 2 హెల్త్ అసిస్టెంట్లు | 1 | 1 |
| బాదేపల్లి | ఇంకా ఎలాంటి పోస్టులు మంజూరు కాలేదు | | |

**ఎక్కడా ఆ పరిస్థితి లేదు.. :** పాలమూరు జిల్లాలో ఎక్కడా మాంసం నాణ్యతను పరీక్షించే పరిస్థితి లేదు. గతంలో ఏదైనా గొర్రె, మేకను వధించాలంటే ముందుగా స్థానిక పశువైద్యుడిచే ధ్రువీకరణ చేసే పద్ధతి ఉండేది. పురపాలికల్లో పశువైద్యుడికి బడ్జెట్‌లో దీనికి సంబంధించిన కొంత నిధులు కేటాయించేవారు. కాని కొన్నేళ్లుగా బడ్జెట్ కేటాయింపులు లేవు. వధించే ముందు గొర్రెలు, మేకలను పరీక్షించేందుకు మా శాఖ వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. నిబంధనల ప్రకారమైతే పశువైద్యుడు ధ్రువీకరించిన తర్వాతే గొర్రెలు, మేకలను వధించాలి. వధించిన తర్వాత ఆ మాంసాన్ని మళ్లీ వైద్యుడు తినేందుకు వినియోగించవచ్చని ధ్రువీకరిస్తూ ముద్ర వేయాలి. కాని ఇది ఈ జిల్లాలోనే కాదు, దాదాపు ఎక్కడా అమలు కావడం లేదు.

**– దుర్గయ్య, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు, మహబూబ్‌నగర్ జిల్లా**

**దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం :** అపరిశుభ్రత వాతావరణంలో జంతువులను వధించడం వల్ల ఇన్‌ఫెక్షన్ సోకుతుంది. పశువైద్యుడి ధ్రువీకరణ లేకుండా వధించే గొర్రెలు, మేకలకు ఏమైనా వ్యాధులుంటే, ఆ మాంసం తినడంతో దీర్ఘకాలికంగా బాధపడే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు పశువైద్యుడు ధ్రువీకరించిన గొర్రె, మేక మాంసాన్ని తీసుకుని బాగా శుభ్రం చేసి తగినంత సమయం ఉడికించి తినడం శ్రేయస్కరం.

**– డా. సౌభాగ్యలక్ష్మి, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో, నారాయణపేట**

### చికెన్ ధరలు

| | వెన్‌కాబ్ | సుగుణ |
|---|---|---|
| ఫాంరేటు | 96–00 | 96–00 |
| రిటైల్ | 111–00 | 116–00 |
| డ్రెస్డ్ | 155–00 | 168–00 |
| స్కిన్‌లెస్ | 183–00 | 197–00 |

# నారాయణపేట

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**నారాయణపేట పట్టణం :** తఖీబాబా ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున గ్యార్వి నిర్వహించి నైవేద్యం సమర్పించారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తదితర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శనివారం రాత్రి దర్గా ఆవరణలో భక్తి ప్రవచనాలు చేశారు.

## నేడు గాంధీ విగ్రహావిష్కరణ

**ధన్వాడ, న్యూస్‌టుడే :** ధన్వాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ ఛైర్మన్ సుంకు ఉమేష్‌కుమార్ తెలిపారు. వాసవీ కబ్ల్ జిల్లా గవర్నర్ రమేష్ బాబు, జిల్లా కేబినెట్ కార్యదర్శి గుబ్బ ఆంజనేయులు, జిల్లా డిప్యూటీ గవర్నర్ నరహరి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఆరుబయట వంటలతో అవస్థ

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు


కోయిలకొండలో చెట్ల కింద వంట చేస్తున్న మహిళలు

న్యూస్‌టుడే, కోయిలకొండ, దామరగిద్ద

విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేస్తోంది. అనారోగ్యానికి గురికాకుండా పరిశుభ్రంగా వండి వడ్డించాలని నిబంధనలను విధించారు. కానీ అవసరమైన వంట గదులను మాత్రం నిర్మించకపోవడంతో ఏజెన్సీ మహిళలు వంటలను చెట్లకింద, అదనపు గదుల్లోని అపరిశుభ్ర పరిసరాల్లో వండుతున్నారు. సరైన గదులు లేకపోవడంతో ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంది.

పరిశుభ్రమైన పరిసరాల్లో వంటలు వండి వడ్డించేలా పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఉపాధి పథకంలో వంట గదులు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించింది. మొదట్లో వీటిని విద్యాశాఖ ఆధ్వర్యంలో చేయాలని నిర్ణయించింది. వారు వారి విధులకే అధిక ప్రాధ్యానం ఇవ్వడంతో పనులపై పర్యవేక్షణ కరవైంది. దీంతో విద్యాశాఖ నుంచి ఉపాధి అధికారులకు బాధ్యతలను బదిలీ చేశారు. ఆ అధికారులు సైతం ఉపాధి పనులకు ప్రాధాన్యంను ఇవ్వడం నిధుల మంజూరులో ఆలస్యం జరగడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

**పరిస్థితి ఇలా.. :** కోయిలకొండ, నారాయణపేట, ధన్వాడ, దామరగిద్ద మండలాలకు ఉపాధి పథకంలో 67 వంట గదులను మంజూరు చేశారు. ఒక్కో భవనానికి సుమారు రూ.2 లక్షల వరకు వెచ్చించడానికి అవకాశం కల్పించారు. చేసిన పనులకు బిల్లులు ఆలస్యంగా రావడంతో గుత్తేదార్లు పనులను వేగవంతం చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా నియోజకవర్గంలోని మండలాల్లో కేవలం 14 వంట గదులు మాత్రమే పూర్తయ్యాయి. మిగతా 53 వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. వంట గదుల పనులను త్వరగా పూర్తి వినియోగంలోకి తెస్తే తమకు ఇబ్బందులు తీరుతాయని ఏజెన్సీ మహిళలు కోరుతున్నారు.

**మండలాల వారీగా పరిస్థితి ఇలా..**

| మండలం | మంజూరైన గదులు | పూర్తయినవి | నిర్మాణంలో ఉన్నవి |
|---|---|---|---|
| కోయిలకొండ | 15 | 03 | 12 |
| ధన్వాడ | 14 | 00 | 14 |
| నారాయణపేట | 27 | 11 | 16 |
| దామరగిద్ద | 11 | 00 | 11 |
| **మొత్తం** | **67** | **14** | **53** |

### చర్యలు తీసుకుంటాం

వంట గదుల పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బిల్లుల ఆలస్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. వంట గదుల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి వచ్చేలా కృషి చేస్తాం.

**- నర్సయ్య, ఏపీవో కోయిలకొండ**

## క్రీడలతో మానసికోల్లాసం


క్రీడాసామగ్రి అందజేస్తున్న చందర్‌నాయక్

**శేర్నపల్లి(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే :** మండలంలోని శేర్నపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి తండా పాఠశాల విద్యార్థులకు శనివారం ఎస్ఎంసీ ఛైర్మన్ చందర్‌నాయక్ క్రీడా సామగ్రిని అందజేశారు. పాఠశాల అభివృద్ధి నిధుల నుంచి రూ.3 వేలు వెచ్చించి విద్యార్థుల సౌకర్యార్థం క్యారమ్, రింగ్‌బాల్, చెస్‌బోర్డు, క్రికెట్ కిట్టు, ఆట వస్తువులు కొనుగోలు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ప్రకాష్,అంగన్‌వాడీ కార్యకర్త చిట్టెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఈసీ అమలుపై పరిశీలన

**ధన్వాడ :** స్థానిక సంత బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐఈసీ(ఇండియన్ ఎడ్యుకేషన్ కలెక్టివిటీ) అమలు అవుతున్న తీరును జిల్లా నోడల్ అధికారి వెంకట నర్సయ్య పరిశీలించారు. ఒకటి నుంచి మూడో తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి వివిధ ప్రశ్నల ద్వారా ప్రతిభను అంచనా వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐఈసీతో పాఠశాలల పరిస్థితులు గతం కన్న మిన్నగా తయారయ్యాయన్నారు. సమన్వయకర్త హన్మంతు, హెచ్ఎం వెంకట్రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బాలుడి అదృశ్యం

**మద్దిపాడు, న్యూస్‌టుడే:** మహబూబ్‌నగర్‌కు చెందిన బాలుడు గ్రోత్‌సెంటర్‌లో అదృశ్యమయ్యాడు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా పెదచింతకుంటకు చెందిన ఎరుకలి చినకూర్మన్న అనే వ్యక్తి తన కుమారుడు అంజన్నతో కలిసి గొర్రెలను తీసుకొని కావలి వెళ్తున్నారు. ఈ నెల 11న గ్రోత్‌సెంటర్ చేరుకున్నారు. రాత్రి... గ్రోత్‌సెంటర్‌లోకి గొర్రెలను తోలి అక్కడే నిద్రపోయారు. ఉదయం లేచిచూడగా... అంజన్న కనిపించలేదు. ఈ మేరకు బాలుడి తండ్రి చినకూర్మన్న ఫిర్యాదు చేయడంతో... కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నిధుల వినియోగంలో నిర్లక్ష్యం

**నారాయణపేట, న్యూస్‌టుడే :** కేంద్రం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.44.17 లక్షలను వినియోగించుకోవడంలో నారాయణపేట పురపాలిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పుర వైస్‌ఛైర్మన్ నందునామాజీ, భాజపా ఫ్లోర్ లీడర్ రఘురామయ్యగౌడ్ ఆరోపించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భాజపా కౌన్సిలర్లతో కలిసి మాట్లాడారు. అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న పుర ఛైర్‌పర్సన్ గందెఅనసూయ ..ఆరునెలల కాలంలో ఒకే ఒక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఘనత సాధించారని విమర్శించారు. కేంద్రం నిధుల వినియోగంలో పాలకులు కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. పుర కార్యాలయంలో ప్రతి విభాగంలో ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించాలని అధికారులు చెబుతుంటే, ఓ అనధికార నేత ఆన్‌లైన్ దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. సత్యసాయి పథకాన్ని యథావిధిగా ఉంచి, మిషన్ భగీరథ పథకాన్ని పట్టణానికి తీసుకురావాలన్నారు. పట్టణంలో సామూహిక మరుగుదొడ్లను, మహిళలకు మూత్రశాలలను ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ట్యాంకర్ల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు పోషల్‌వినోద్, గౌతమీస్వామి, సుజాత, భారతమ్మ, నర్సమ్మ, రామలక్ష్మమ్మ, కోఆప్షన్ సభ్యులు కృష్ణ, తాజుద్దీన్ పాల్గొన్నారు.

## ఈ-పాస్ యంత్రాలతోనే ఎరువుల విక్రయం

**కోయిలకొండ, న్యూస్‌టుడే :** ఎరువులను విక్రయించే డీలర్లు జనవరి ఒకటి నుంచి తప్పని సరిగా ఈ -పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక సహకార సంఘంతో పాటు ఎరువుల డీలర్లకు ఆరు ఈ-పాస్ యంత్రాలను అందించామన్నారు. డీలర్లకు వాటిని ఎలా వినియోగించాలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా వేలి ముద్రను తీసుకోవాలని డీలర్లకు సూచించినట్లు చెప్పారు. డీలర్లు ఈ ఆదేశాలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

## లక్ష్యం నిర్దేశించుకొని చదవాలి



విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న రమేష్

**రాయణపేట, న్యూస్‌టుడే :** నారాయణపేట శిశుమందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నగర వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, వాసవీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు జూలురి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల పాఠశాలల ఆవరణలో సరస్వతీ మాత విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్ పురోహిత్ మాట్లాడుతూ.. చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహాన్ని నారాయణపేటలో ఆవిష్కరించడం, అందులోనూ శిశుమందిర్ పాఠశాలలో ఏర్పాటు చేయడం ఆనందదాయకం అన్నారు. .పాఠశాల ఆవరణలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంబాగ్ కార్యదర్శి ఎల్లప్ప వాసవీ క్లబ్ సభ్యులను అభినందించారు. అనంతరం జూలూరి రమేష్‌బాబును ఘనంగా సత్కరించారు. అంతకుముందు క్లబ్ ఆధ్వర్యంలో పది మంది పేదలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా సభ్యులు దొంత నరహరి, నాగరాజ్, రిజినల్ కార్యదర్శి రఘునాథ్‌గుప్తా, గూడూరు సత్యం, వాసవీ,వనిత క్లబ్‌ల జోన్ ఛైర్మన్ సొంతపు శ్రీధర్, అధ్యక్షురాలు కవిత ప్రవీణ్, కార్యదర్శి ఉమా, కోశాధికారి సుకన్య, నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌శెట్టి, నగరేశ్వర ఆలయ ఛైర్మన్ సతీష్‌పాలాది, సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి


ఉప కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీకేఎస్ నాయకులు

**నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే :** నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రంలో అవకతవకలకు పాల్పడుతున్నారని, వెంటనే చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఉప కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌యార్డుకు పెద్ద ఎత్తున కందులు వస్తున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 120 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలుచేశారని సంఘం నాయకులు వాపోయారు. కందులు విక్రయానికి వచ్చిన రైతులకు ఫిబ్రవరి నెలలో ధాన్యం తీసుకురావాలని టోకెన్లు ఇస్తున్నారని, దీంతో చేసేదిలేక ప్రైవేటుగా విక్రయించి రూ.వేలు నష్టపోతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు గోవింద్‌గారి లక్ష్మీకాంత్, గోవిందప్ప, ప్రభుమిస్కిన్, రంగారెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉప కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. శనివారం టీఎస్‌యూటీఎఫ్ 2018 సంవత్సర కాలమానిని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుపాల్, నాయకులతో కలిసి ఉప కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రమేష్, సాయన్న, వెంకట్‌నాయక్, బాలాజీ, మాణిక్‌రావు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనుల పరిశీలన

**నారాయణపేట, న్యూస్‌టుడే :** నారాయణపేట పట్టణ శివారులో కొనసాగుతున్న మిషన్ భగీరథ ట్యాంకుల నిర్మాణ పనులను శనివారం సాయంత్రం ప్రజారోగ్యశాఖ ఈఈ రమణమూర్తి, డిప్యూటీ ఈఈ రియాజ్ పరిశీలించారు. ట్యాంకు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించరాదని గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుర కమిషనర్ సురేష్, ఇంజినీర్ మహేష్, తెరాస జిల్లా నాయకులు గందె చంద్రకాంత్ పాల్గొన్నారు.

## హిందీ అభ్యర్థులకు టీఆర్టీలో అవకాశం కల్పించాలి

**నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే :** హిందీ విద్వాన్ అభ్యర్థులకు టెట్‌లో అవకాశం కల్పించి డీయస్సీ(టీఆర్టీ)లో అవకాశం కల్పించలేదని వారికి కూడా అవకాశం కల్పించాలని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కె.కాశీనాథ్ పేర్కొన్నారు. పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం హిందీ అభ్యర్థులకు టీఆర్టీలో అవకాశం కల్పించాలని స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్, అభ్యర్థులు తాయప్ప, సలీం, అంజి, రఫి, కృష్ణ పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి

**కోయిలకొండ, న్యూస్‌టుడే :** మండలంలోని రైతులు వ్యవసాయ బోర్లకు ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని విద్యుత్తుశాఖ ఏడీ శ్రీనివాసులు తెలిపారు. జనవరి1 నుంచి 24 గంటల విద్యుత్తును వ్యవసాయం కోసం అందించనున్నట్లు సూచించారు. రైతులు పంటలను రక్షించుకోవడానికి పొలాల చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్తు కంచెతో అడవి జంతువులు, మనుషులు ప్రమాదాలకు గురవతున్నారని వాటిని తొలగించాలన్నారు. 24 గంటల విద్యుత్తుతో స్టార్టర్ల అవసరం ఉండదని వాటిని వెంటనే తొలగించాలని ఏడీ పేర్కొన్నారు.

**నారాయణపేట టౌన్**

ఫైర్ స్టేషన్ : 101
అవినీతి నిరోధక శాఖ : 9440446143; విద్యుత్ ఎంక్వయిరీ : 282548
వాటర్ సప్లై: 282430; ప్రభుత్వాసుపత్రి : 282354
గ్యాస్ ఏజెన్సీ : 282462; అంబులెన్స్ నెం: 108, 283664
ఎమ్మార్వో ఆఫీస్ : 282534; ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331
పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333; పోలీస్ కంట్రోల్ రూం: 100
మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091; ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531
అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

# నారాయణపేట



## వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ధన్వాడ, న్యూస్‌టుడే :** మండలంలోని ప్రజలు కొత్త సంవత్సర వేడుకల్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ జానకిరాంరెడ్డి కోరారు. ఉత్సవాలను పురస్కరించుకొని మద్యం తాగి వాహనాలు నడపరాదని ఒకవేళ దీనిని విస్మరిస్తే జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరగరాదని, గ్రామాలను అపరిశుభ్ర పరిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. శాంతిని కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



## సమాజంలో మార్పు తీసుకురావాలి : కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్

**ధన్వాడ, న్యూస్‌టుడే :** వాయిస్ ఫర్ గర్ల్స్‌లోని దిశ, పరిచయ, సఖీ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న అంశాలతో సమాజంలో మార్పు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్ కస్తూర్బా విద్యార్థినులను కోరారు. శనివారం సాయంత్రం ధన్వాడలో వాయిస్ ఫర్ గర్ల్స్ ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ముందు విద్యార్థినుల ప్రదర్శనల్ని తిలకించారు. తాగునీటి ఆవశ్యకత, అడవుల సంరక్షణ, చదువు ప్రాముఖ్యం తదితర వాటిపై నాటికలు, పాటల రూపంలో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వాయిస్ ఫర్ గర్ల్స్ ద్వారా నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ఇప్పటి వరకు నేర్చుకున్న అంశాల నుంచి బాల్య వివాహాలను అడ్డుకున్నామని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామని, చదువే ముఖ్యమని తెలుసుకున్నామని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో మార్పు ఒకే సారి రాదన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. జాతరల సందర్భంగా బాల్య వివాహాలు, జోగిని లాంటి కార్యక్రమాలకు పాల్పడుతుంటారని వీటిని నివారించాలని సాధ్యం కాకపోతే టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి చిరునామా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. స్థానిక తహశీల్దారు పార్థసారథి, ప్రత్యేకాధికారిణి గంగమ్మ, ఐఈసీ జిల్లా నోడల్ అధికారి వెంకటనర్సయ్య, మండల సమన్వయకర్త హన్మంతు, పీఈటీలు రమణ, జ్యోతిర్మయి, వాయిస్ ఫర్ గర్ల్స్ బృంద సభ్యులు ప్రతిభ, సూర్య ప్రియాంక, శ్రయ, శ్యామల, దీప్తి, విద్య, బ్యూటీ, శ్రీలేఖ, మౌనిక, చరితలతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**సిబ్బంది కొరత తీర్చాలి :** వాయిస్ ఫర్ గర్ల్స్ సభ్యులు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులు వివరించారు. వంట గది ఇరుకుగా ఉందని, వంట సిబ్బంది కొరత ఉందని, దీంతో విద్యార్థినులే వంటలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తాగునీటి సమస్య ఉందని వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## కేశవర్ధన్‌రెడ్డికి నివాళి

**ధన్వాడ, న్యూస్‌టుడే :** నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, జిల్లా తెరాస కార్యదర్శి చిట్టెం కేశవర్దన్‌రెడ్డి వర్ధంతిని శనివారం ధన్వాడలో నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న తెరాస కట్ట వద్ద ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. జిల్లా తెరాస ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఏపీవోల సంఘం అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ రాజేందర్‌గౌడ్, పేట మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ధన్వాడ విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సర్పంచి ఇందిర, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**దామరగిద్ద, న్యూస్‌టుడే :** చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని కొడంగల్ కోర్టు న్యాయమూర్తి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చట్టాల గురించి వివరించారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి రామ్మోహన్‌రెడ్డి

ప్రధానంగా బాల్యవివాహాలు, బాలకార్మికులు, మోటారు వాహనాల చట్టం, వేధింపులు, కోర్టు కేసులు, నేరాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, స్థానిక ఎస్ఐ నరేష్, ఇంఛార్జి ప్రిన్సిపల్ ఎం.డి జలాలోద్దిన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో దేహదారుఢ్యం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నేతలు

**ధన్వాడ, న్యూస్‌టుడే :** క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక అప్పాజీ మైదానంలో చిట్టెం కేశవర్ధన్‌రెడ్డి స్మారక డివిజన్ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచి ఇందిర, రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్‌రెడ్డితో కలిసి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కోరారు. సర్పంచి ఇందిర , మాజీ సర్పంచి రాజుయాదవ్ క్రీడల్ని ప్రారంభించారు. మొత్తం 30 జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో ఇంకా రహ్మాన్‌ఖాన్, అబ్దుల్‌రహ్మాన్, బాల్‌రాజు, శంకర్, సూరిగౌడ్, బాల్‌రెడ్డి, రఘువీర్, హనుమద్దాసు, పటేల్ నర్సింలు, బాలప్ప, సందరవిలతో పాటు ధన్వాడ క్రికెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్టి బుర్రలో ఎన్ని ఊహాలో..



విజ్ఞాన మేళాలో విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

**నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి నారాయణపేటలోని బ్రిల్లియంట్ ఉన్నత పాఠశాలలో శనివారం విజ్ఞానమేళా నిర్వహించారు. మేళాలో చిన్నారులు వివిధ ప్రదర్శనలు చేపట్టి ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి పాల్గొని చిన్నారులు ఏర్పాటు చేసి ప్రదర్శనలు చూసి అభినందించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే ఉత్తమ ప్రదర్శనలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఇందిర కిషోర్, కోఆర్డీనేటర్ రవీందర్‌గౌడ్, పాఠశాల ప్రధానాచార్యులు పరంజోతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కంది రైతులకు బోనస్ అందజేయాలి



సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

**ధన్వాడ, న్యూస్‌టుడే :** రాష్ట్రంలోనూ కంది రైతులకు క్వింటాకు అదనంగా రూ. 550 బోనస్ అందజేయాలని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక సింగిల్‌విండో ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ రాజేందర్‌గౌడ్, విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం కర్ణాటకలో ఒక క్వింటా కందికి రూ. 6 వేలు చెల్లిస్తున్నారన్నారు. ఇదే విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. తెరాస ప్రభుత్వం వాగ్దానాలకే పరిమితం కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇంత వరకు ఏ ఒక్క ఊరిలోనూ రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని విమర్శించారు. పేట కౌన్సిలర్ రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు వినోద్‌కుమార్

**నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే :** పట్టణ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దంతవైద్య శిబిరం నిర్వహించారు. వెంకటేశ్వర దంతవైద్యశాల వారిచే ఏర్పాటు చేసిన శిబిరంలో 85 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. టూత్‌పేస్టులు, బ్రెష్‌లు అందజేశారు. దంత సమస్యలున్న విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, డాక్టర్ లయన్ వినోద్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, బండి గోపాల్‌రెడ్డి, కృష్ణ డైట్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింహామూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యం

**ధన్వాడ, న్యూస్‌టుడే :** బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యమని జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు కెంచె ఉదయభాను అన్నారు. శనివారం ధన్వాడలో 183వ బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన బూత్ కమిటీలు బలోపేతం కావాలన్నారు. వైస్ఎంపీపీ రాంచంద్రయ్య మాట్లాడుతూ.. ప్రతి బూత్ కమిటీ సభ్యుడు కేటాయించిన ఒక పేరా ఓటర్లపై దృష్టి పెట్టాలని వారందరిని పార్టీ వైపు మళ్లించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్, ఎర్రప్ప, నర్సింహులు, బూత్ కమిటీ అధ్యక్షుడు జములప్ప, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, కార్యదర్శి మహేందర్‌గౌడ్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం

**కోయిలకొండ, న్యూస్‌టుడే :** మండలంలో రెండు రోజులుగా ఆన్‌లైన్ సేవలు అందక వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. సాంకేతిక కారణాలతో మూడు రోజుల నుంచి సేవలు నిలిచిపోయాయి. టెలిఫోన్ అధికారులు అవసరమైన మరమ్మతులను చేయడం లేదు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, మీసేవల్లో ప్రజలకు సేవలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బ్యాంకు లావాదేవీల కోసం వచ్చే ప్రజలకు సర్దిచెప్పలేకపోతున్నామని బ్యాంకు అధికారులు వాపోతున్నారు. సిగ్నల్స్ అందక సెల్‌ఫోన్లు సైతం పనిచేయడం లేదు. దీంతో మండలవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

## తహశీల్దారు కార్యాలయం ముట్టడి



ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


**ధన్వాడ, న్యూస్‌టుడే :** స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు. మూడు నెలలుగా రెగ్యులర్ తహశీల్దారు లేరు. దీనికి తోడు కార్యాలయానికి సొంత భవనం లేదు. ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ముందు బస్టాండ్ నుంచి కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.. పది రోజుల్లోగా కొత్త తహశీల్దారును నియమించకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యాలయంలో ఉన్న అధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ధన్వాడ సర్పంచి ఇందిర, కిష్టాపూర్ ఎంపీటీసీ ఆంజనేయులు, మాజీ సర్పంచి రాజుయాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సోహైల్‌అహ్మద్, నర్సింహులునాయుడు, రఫీయోద్దీన్, ఆనంద్‌గౌడ్, నరేందర్, నాసర్, శాంతికుమార్, వెంకట్రాములు, బాలయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వానివి అమలుకు సాధ్యం కాని హామీలు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**బల్మూరు, న్యూస్‌టుడే :** తెరాస ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు సీఎం కేసీఆర్ అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని పరిగి ఎమ్మెల్యే, ఉమ్మడిజిల్లా ఇన్‌ఛార్జి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మహాదేవ్‌పూర్‌లో బూత్ కమిటీల ఏర్పాటు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధానంలో మార్పులు తీసుకరావటానికి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో 31 ఎస్సీ, ఎస్టీ నియోజక వర్గాలు ఉన్నాయని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ పై ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని పోరాటం చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ హయాంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రీయంబర్స్ ఇచ్చారని, ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, శ్రీపతి రావు, నేతలు జంగయ్య, సుధాకర్ గౌడ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక.. :** గ్రామాలలో కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ తెలిపారు. జెండా ఆవిష్కరణ చేసి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 40మంది కార్యకర్తలు డా. వంశీకృష్ణ సమక్షంలో పార్టీలో చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి





# నాట్యవిన్యాసం.. ధ్యాన సందేశం

- ఘనంగా మహాచక్రం సంబరాలు
- పిరమిడ్‌కు పోటెత్తిన జనం

**కడ్తాల్, న్యూస్‌టుడే :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ సమీపంలోని కైలాసపురి మహేశ్వర పిరమిడ్‌లో శనివారం ధ్యాన మహాచక్రం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు సుభాష్ పత్రీజీ ధ్యానులను ఉద్దేశించి ఇచ్చిన సందేశం ఆలోచింపజేసింది. అదేవిధంగా వేదికపై కళాకారులు, చిన్నారులు, విద్యార్థులు నృత్యాలను చేసి ఆకట్టుకొన్నారు. సంగీతానికి లయబద్ధంగా వారు చేసిన నృత్యాలు ధ్యానులు, సందర్శకులను ఉర్రూతలూగించాయి. శనివారం వారాంతం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ధ్యానులు, సందర్శకులు అధికసంఖ్యలో తరలి వచ్చారు. శనివారం పిరమిడ్ ఆవరణ కళకళలాడింది.



యువతుల నాట్యరూపకం



వేదికపై యువతుల నృత్య ప్రదర్శన

# యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తల అవగాహన



క్షేత్రస్థాయిలో ట్రేలో పెంచిన నారును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

**రంగాపురం(పెబ్బేరు) :** మండలంలో యాసంగి వరి నారుకు చలి ప్రభావం.. యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని రంగాపురంలో యాసంగి వరినారు మడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు అందించారు. ఏరువాక శాస్త్రవేత్త రామకృష్ణబాబు, విస్తరణ అధికారి అరుణ, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, ఏవో కురుమయ్య గ్రామంలో రైతులతో సమావేశమై వరి నారు మడిలో సెంటుకు 10 కిలోల ఫాస్ఫరస్ వేసుకోవాలన్నారు. నారు కొనలు పసుపు రంగుగా మారితే చిలిటెడ్ జింక్ సెంటుకు 100 గ్రాములు పిచికారీ చేయాలని, ఆకులు తెల్లగా ఉండి రసం పీల్చినట్లుగా ఉంటే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 గ్రాములు సెంటు నారుమడిలో పిచికారీ చేయాలని సూచించారు. నాటేటప్పుడు నారు కొనలు తెంచాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి రామ్మోహన్‌రెడ్డి పొలంలో నాటువేసే యంత్రాన్ని, ట్రేలలో పెంచిన నారును పరిశీలించారు.

## గ్రామాలన్నీ సస్యశ్యామలం చేస్తాం : నిరంజన్‌రెడ్డి

**గోపాల్‌పేట :** ప్రతి గ్రామానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని అందించి గ్రామాలన్నీ సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం జయన్నతిరుమలాపురంలో రాయితీ తుంపర పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. అక్కడే రైతులతో మాట్లాడారు. జయన్నతిరుమలాపురానికి నీరు తేవడానికి కృషి చేస్తున్నానన్నారు. కాలువలను తవ్వడానికి గుట్టలు అడ్డంగా ఉన్నందున సమస్య ఏర్పడిందని, రెండుగ్రామాలకు నీరు తెస్తానని ఆయన తెలిపారు. గత పాలనలో సాగునీరు లేక పాలమూరు జిల్లాలోని భూములన్నీ బీడుగా మారాయన్నారు. తెరాస అధికారంలోకి వచ్చాక పాలమూరు పెండింగు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయించారన్నారు. రెండేళ్లుగా వనపర్తి జిల్లాలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు పారుతోందన్నారు. బీడుభూములన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. అన్ని ప్రాంతాలకు సాగునీరు అందేలా చూస్తానన్నారు. ఎంపీపీ జానకీరాంరెడ్డి, రైతు సమన్వయ సమితి సమన్వయకర్త తిరుపతియాదవ్, తెరాస నాయకులు దొడ్డ రాములు, శ్రావణ్‌కుమార్, రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మహిళలకు బ్యుటీషియన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ సాంస్కృతికం :** స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా ఓనెక్స్ మెడికల్ అండ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ న్యూదిల్లీ వారి ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకురాలు ఎం.పద్మావతిదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద 45 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. కనీసం 6వ తరగతి ఆపైన చదివిన మహిళలు, యువతులు ఈ బ్యూటీషియన్ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. జనవరి 1న శిక్షణ ప్రారంభమౌతుందని, ఆసక్తి ఉన్న వారు మహబూబ్‌నగర్ పట్టణం మెట్టుగడ్డలోని తమ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 99896 29404, 62816 50472 ఫోన్‌నంబర్లలో సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.




# ప్రయాణానికి మరింత భద్రత

**● ప్రభుత్వం ఆధ్వర్యంలో చోదక శిక్షణ కేంద్రాల ఏర్పాటు**

**● ఆర్టీఏ కార్యాలయాల్లో మౌలిక వసతులు ● జిల్లాకు రూ.5 కోట్ల చొప్పున మంజూరు**

**నిబంధనలపై అవగాహన లేమి.. తగిన శిక్షణ లేకపోవడంతో రహదారులపై ఏటా వందలాది ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి.. ఫలితంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగి అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి.. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.. వాహన చోదకులకు తగిన శిక్షణ ఇవ్వడానికి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంకల్పించింది.. ఆర్టీఏ కార్యాలయాల వద్ద మౌలిక వసతులు అభివృద్ధి పరిచి లైసెన్స్‌ల కోసం వచ్చేవారికి పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించేలా ట్రాక్‌లు నిర్మించనుంది. ఇందుకు జిల్లాకు రూ.5 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది.. దీంతో నాలుగు జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటై యువతకు నిబంధనలపై అవగాహన పెరిగే అవకాశముంది..**




పచ్చదనంతో అలరారుతున్న డ్రైవింగ్‌ ట్రాక్‌

## ప్రమాదాలకు కారణాలు



- చోదకులకు నిబంధనలపై అవగాహన లేకపోవడం
- నిద్రమత్తు
- రహదారి సూచికలను పాటించకపోవడం
- తాగి నడపడం
- చరవాణిలో మాట్లాడుతూ వెళ్లడం
- అతి వేగం

## ప్రమాదాల తీరు ఇలా..




న్యూస్‌టుడే, పాలమూరు

రహదారి భద్రత కోసం సర్కారు నడుము చుట్టింది. అందులో భాగంగానే డ్రైవింగ్‌ శిక్షణకు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడా ప్రభుత్వపరంగా డ్రైవింగ్‌ శిక్షణ కేంద్రాలు లేవు. ప్రైవేటులో ఉన్నా చిన్న కార్లలో నేర్చుకునే యువత పెద్ద వాహనాలు నడిపినప్పుడు తడబడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. మౌలిక వసతులపరంగా మహబూబ్‌నగర్‌, గద్వాల, పెబ్బేరు ఆర్టీఏ కార్యాలయాల వద్ద మాత్రమే వాహన చోదక పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. వనపర్తి, నాగర్‌ కర్నూల్‌, కల్వకుర్తి తదితర ఆర్టీఏ ప్రాంతీయ కార్యాలయాల వద్ద ఎలాంటి చోదక పరీక్ష కేంద్రాలు లేవు. దీంతో లైసెన్సు కోసం వచ్చినవారి డ్రైవింగ్‌ పూర్తిస్థాయిలో పరీక్షించకుండానే లైసెన్స్‌లను మంజూరు చేస్తున్నారు. ఇక ఈ విధానం చెల్లే పరిస్థితి ఉండదు. ప్రభుత్వమే ప్రతి జిల్లాకు ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతోపాటు వాటి ద్వారా ఆ జిల్లాలో కార్లు, మ్యాక్సీ క్యాబులు, లారీలు, డీసీఎంలు, జీపులు, ప్రైవేట్‌ బస్సులు, ఇతర పెద్ద సరకు వాహనాలను నడిపేందుకు అసక్తి ఉన్న యువతకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆర్టీఏ ద్వారా ఏర్పాటు చేసి శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు డ్రైవింగ్‌ లైసెన్స్‌లను మంజూరు చేయనున్నారు. వాహన చోదక పరీక్షకు ట్రాక్‌లు ఏర్పాటు చేసి పరీక్షలు పూర్తిస్థాయిలో నిర్వహించనున్నారు.

● ప్రయాణికులను, సరకులను రవాణా చేసే వాహనాలను నడిపే డ్రైవర్లకు కనీసం 45 రోజులపాటు శిక్షణ ఉండాలి. కాని అన్ని రోజులు నేర్చుకుంటున్నవారు చాలా తక్కువ. పెద్ద వాహనాల వెంట క్లీనర్‌గా వెళ్లిన వారు కొంతమందికి కొంత అనుభవం ఉంటున్నా, మిగతావారు పదిహేను రోజులపాటు ప్రైవేటు శిక్షణ కేంద్రాల్లో నేర్చుకుని లైసెన్స్‌లు తీసుకుంటున్నారు. వీరికి రహదారి భద్రతపై పూర్తిస్థాయి అవగాహన లేక ప్రమాదాలకు గురవుతున్నారు.

| వాహనాలు | వాహనాల సంఖ్య | లైసెన్స్‌లు పొందినవారు |
|---|---|---|
| చిన్న, పెద్ద లారీలు | 6,330 | 8,732 |
| పాఠశాల బస్సులు | 1,070 | 1436 |
| ప్రైవేట్‌ బస్సులు | 110 | 560 |
| మోటార్‌ క్యాబులు | 2,913 | 14,556 |
| ఆటో రిక్షాలు | 15,896 | 14,718 |
| సొంత వాహనాలు(కార్లు) | 17,723 | 39,962 |

## కార్మిక శాఖ అనుమతి తప్పనిసరి

ప్రభుత్వ కొత్త మార్గదర్శకాల ప్రకారం రహదారులపై నడిచే అన్ని రకాల రవాణా వాహనాలు తప్పనిసరిగా రవాణాశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సిందే. తమ వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను అక్కడ నమోదు చేసిన తరువాత ఒక గుర్తింపు నంబర్‌ వస్తోంది. ఈ నంబర్‌ ద్వారా వాహనానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రయాణికులను తరలించేటప్పుడు ఎలాంటి సంఘటన జరిగినా సత్వర సమాచారాన్ని తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయివేట్‌ వాహనాల ద్వారా తరలిస్తున్నప్పుడు కార్మిక శాఖ చట్ట ప్రకారం అనుమతి ఉండాలి. అందువల్ల రవాణాశాఖ కార్మిక శాఖ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి నిర్ణయం తీసుకుంది. రవాణాశాఖ అధికారులు ప్రైవేటు వాహనాలను తనిఖీ చేసేటప్పుడు కార్మిక శాఖ ఇచ్చిన గుర్తింపు సంఖ్య ఆధారంగానే పరిశీలన చేస్తారు. కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేయకుంటే చర్యలు చేపట్టనుంది. త్రైమాసిక పన్నులను కూడా తీసుకోరు. అంతేకాదు ఆ వాహనాలను జప్తు చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు తప్పనిసరిగా ఇద్దరు వాహన చోదకులు ఉండేలా కొత్త నిబంధనను అమలులోకి తెచ్చారు.

## నిధులు వచ్చిన వెంటనే పనులు

జిల్లాకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిధులు జిల్లాకు వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తాం. ముఖ్యంగా వాహన చోదక శిక్షణ కేంద్రాలు ఉమ్మడి జిల్లాలో ఒక్కటి కూడా లేదు. ఇప్పుడు వాటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం మంచిది. దీనివల్ల నిబంధనలు పూర్తిగా తెలుస్తాయి. ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుంది.

**- మమత, రవాణా శాఖ ఉప కమిషనర్‌**

# ప్రైవేట్‌ పాఠశాలల నిర్వహణలో పారదర్శకత

**వీరన్నపేట (మహబూబ్‌నగర్‌) :** ప్రైవేట్‌ పాఠశాలల నిర్వహణ ఇక ముందు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రైవేట్‌ పాఠశాలల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జలజం సత్యనారాయణ తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాది పది శాతం రుసుములు పెంచుకునేందుకు కమిటీ సిఫార్సు చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. కొందరు కార్పొరేట్‌ పాఠశాలలను దృష్టిలో ఉంచుకొని సిఫార్సులను వ్యతిరేకిస్తున్నారని, కాని కార్పొరేట్‌ పాఠశాలలతో అన్ని ప్రైవేట్‌ పాఠశాలలను పోల్చొద్దని కోరారు. సంఘం జిల్లా గౌరవ సలహాదారు బెక్కం జనార్ధన్‌, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌, వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు మాధవి, నాయకులు అంజిరెడ్డి, సురేందర్‌గౌడ్‌, రాములు, నర్సింహన్‌, అక్తర్‌హుస్సేన్‌, మల్లికార్జున్‌, అక్తర్‌, హరినాథ్‌గౌడ్‌, కృష్ణ పాల్గొన్నారు.

# పది మంది ఎస్‌ఐలకు సీఐలుగా పదోన్నతులు

**మహబూబ్‌నగర్‌ (నేరవిభాగం), న్యూస్‌టుడే :** మహబూబూనగర్‌ ఉమ్మడి జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు ఎస్‌ఐలకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం పది మంది ఎస్‌ఐలకు పదోన్నతులు లభించాయి. పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం వీరికి పోస్టింగ్‌ల విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మహబూబ్‌నగర్‌ ఇంటలిజెన్సీలో పని చేస్తున్న డీకే మహేశ్వర్‌రావు, జడ్చర్ల పోలీసు శిక్షణ కేంద్రంలో పని చేస్తున్న సాయికుమార్‌, మహబూబ్‌నగర్‌ డీసీఆర్బీలో పని చేస్తున్న కిషన్‌నాయక్‌, కోయిలకొండ ఎస్‌ఐగా పని చేస్తున్న పి.శ్రీకాంత్‌రెడ్డి, బాలానగర్‌ ఎస్‌ఐగా పని చేస్తున్న నిరంజన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌ జిల్లాలో పని చేస్తున్న బాబ్యానాయక్‌, జహంగీర్‌, కనకయ్య, వెంకట్‌రెడ్డి, వనపర్తి జిల్లాలో పని చేస్తున్న జేసీ చంద్రశేఖర్‌కు పదోన్నతులు లభించాయి.

# పిలిచినా రాలేదని.. రైతును చితకబాదిన కలెక్టర్‌ అంగరక్షకులు



కొట్టారని చెబుతున్న బాధితుడు రఘువీరారెడ్డి, భార్య అనిత, కూలీలు

**దామరగిద్ద, న్యూస్‌టుడే :** కలెక్టరు పిలిచినా రాలేదంటూ పొలంలో కరిగెట వేస్తున్న రైతును కలెక్టర్‌ అంగరక్షకులు చితకబాదారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు రఘువీరారెడ్డి, కూలీల కథనం ప్రకారం వివరాలు ఇలా .. మహబూబ్‌నగర్‌ జిల్లా కలెక్టర్‌ రొనాల్డ్‌రోస్‌, నారాయణపేట ఉపకలెక్టర్‌ కృష్ణఆదిత్య మద్దూర్‌ కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమం ముగించుకుని నారాయణపేటకు బయలుదేరారు. మార్గ మధ్యంలో ఉన్న దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామ సమీపంలో వరి నాటు వేసేందుకు రైతు రఘువీరారెడ్డి ట్రాక్టర్‌ కేజీవీల్స్‌తో కరిగెట దున్నుతున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న జిల్లా కలెక్టర్‌ రైతు కేజీవీల్స్‌తో బీటీ రోడ్డుపై నుంచి వెళ్లి పొలంలో కరిగెట చేస్తున్నారు కేజీవీల్స్‌తో వెళితే రోడ్డు పాడవుతుందని కలెక్టర్‌ తన అంగరక్షకులతో రైతును పిలవమని కోరారు. దీంతో అంగరక్షకులు కలెక్టర్‌ పిలుస్తున్నరంటూ రైతు రఘువీరారెడ్డిని పిలిచారు. దీనికి రైతు నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్‌ అంగరక్షకులు ఎందుకురావంటూ రైతును చితకబాదారు. దీనిపై రైతు తను కేజీవీల్స్‌తో ట్రాక్టర్‌ను రోడ్డుపై నుంచి తీసుకొస్తే జరిమానా విధించాలేతప్ప ఇష్టానుసారంగా కలెక్టర్‌ అంగరక్షకులు కొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. తనను కొట్టడంతోపాటు తనపై కేసు నమోదు చేస్తామని బెదిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో కూలీలు ,గ్రామస్థులు రైతును కొట్టారంటు గుమిగూడారు. అప్పటికే కలెక్టర్‌, పేట ఉపకలెక్టర్‌ వెళ్లిపోయారు. కలెక్టర్‌ వెనుక ఉన్న డీపీఆర్‌వో వాహనాన్ని కొందరు అడ్డుకుని టైరులో గాలి తీశారు. వెంటనే ఎస్సైలు నారాయణపేట మధుసూదన్‌గౌడ్‌, దామరగిద్ద నరేష్‌తోపాటు మద్దూర్‌ ఎస్సై, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను పంపించారు. దీనిపై రైతు కలెక్టరు, ఉపకలెక్టరుపై ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేష్‌ తెలిపారు.




గ్రామస్థులకు నచ్చజెబుతున్న ఎస్సై

# పేదల వైద్యులు

వైద్య వృత్తిని చేపట్టిన నాటి నుంచి పేదలకు సేవనే పరమావధిగా భావించారు.. ఒక్క రూపాయి ఫీజు నుంచి వైద్య సేవలు ప్రారంభించారు.. ఇప్పటికి తక్కువ ధరకే వైద్య సేవలు అందిస్తున్నారు.. ఎంబీబీఎస్ వైద్యులు అయినప్పటికి ఎండీ.. ఇతర నిపుణులకు తీసిపోని సేవలందించే వీరు అనవసరంగా మందులు రాయకుండా.. పరీక్షలు చేయించకుండా పేదల మన్ననలు అందుకుంటున్నారు. వైద్య వృత్తిలో వ్యాపార ధోరణి విపరీతంగా పెరిగి పోతున్న ఈ రోజుల్లో కూడా వీరు వారు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ముందుకు వెళ్తూ పేదల వైద్యులుగా పేరు సంపాదించారు.. మహబూబ్‌నగర్‌లో వైద్యులు ప్రస్తుతం రూ.200 నుంచి రూ.250 వరకు రుసుం వసూలు చేస్తుండగా వీరు రూ.100 రుసుంగా నిర్ణయించినా పేదల నుంచి మాత్రం ఎంత ఇస్తే అంత తీసుకుని సేవలు అందిస్తున్నారు.


– న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

**ఏళ్లుగా తక్కువ రుసుములతో వైద్య సేవలు**



**అనవసరంగా మందులు రాయడం.. పరీక్షలకు దూరం**

## విశ్రాంతి లేకుండా సేవలు..


డా.వీరప్ప


ఈయన పేరు డా.వీరప్ప. ఎంబీబీఎస్ పూర్తి చేసి 1973లో వైద్య వృత్తిని చేపట్టారు. అప్పట్లో వైద్యం కోసం పెద్దవారికి రూ.3, చిన్న పిల్లలకు రూ.2 ఫీజు తీసుకునేవారు. 1976లో ప్రభుత్వ వైద్యుడిగా నియామకం అయ్యారు. మద్దూర్, ఖిల్లాగణపురంతోపాటు జిల్లా ఆస్పత్రిలో ఏకంగా పదహారు సంవత్సరాలు పని చేశారు. అప్పటి నుంచీ పేదలకు సేవలందించడం తన బాధ్యతగా భావించేవారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కూడా రుసుం ఇవ్వాలని కచ్చితం చేసేవారు కాదు. ఉద్యోగ విరమణ తరవాత కూడా పట్టణ ఆరోగ్య కేంద్రాలు, రెడ్‌క్రాస్‌లో ఏడు సంవత్సరాల పాటు పని చేశారు. ప్రస్తుతం జనరల్ ఆస్పత్రి సమీపంలో చిన్నపాటి ఆస్పత్రిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రూ.50 నుంచి రూ.70 ఫీజు తీసుకొని మెరుగైన సేవలు అందిస్తున్నారు. అనవసరం అయిన మందులు, పరీక్షల నిమిత్తం పంపించకుండా రోగి చెప్పే లక్షణాల ఆధారంగానే వైద్య సేవలు అందిస్తున్నారనే పేరు ఉంది. ఇప్పటికి రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు కాకుండా జనరల్ ఆస్పత్రి, ఉస్మానియా, గాంధీ, నిమ్స్ వంటి ఆస్పత్రులకు రెఫర్ చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

## పైసలు లేకపోయినా..


డా.గంగాధర్ గౌడ్

ఈయన పేరు డా.గంగాధర్ గౌడ్. 1975లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. మూసాపేట, ఆత్మకూర్‌తో పాటు మహబూబ్‌నగర్‌లో వైద్య సేవలు ప్రారంభించారు. ఈయన వైద్య సేవలు ప్రారంభించిన సమయంలో కూడా రూపాయికే వైద్య సేవలు అందించేవారు. పేదల ఆర్థిక పరిస్థితులు గుర్తించి తక్కువ ధరలకే వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం రూ.100 ఫీజు నిర్ణయించినా రూ.50 నుంచి రూ.100 ఎంత ఇస్తే అంత తీసుకుంటున్నారు. గ్రామాల నుంచి తెలిసిన వారు వస్తే డబ్బు ఇవ్వకపోయినా పట్టించుకోరు. అనవసరమైన మందులివ్వడం, పరీక్షలు చేయించడాన్ని ఇష్టపడని ఈయన వద్దకు ప్రతి రోజు 40 నుంచి 50 మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు.

## ఎంత ఇస్తే అంత..


డా.మురళీధర్‌రావు

ఈయన పేరు డా.మురళీధర్ రావు. డీసీఐఎం పూర్తి చేసి 1968లో వైద్య వృత్తిని ప్రారంభించారు. ఆల్లోపతితోపాటు మెడిసిన్ కోర్సు కలిపి అయిదు సంవత్సరాలపాటు చదివిన తర్వాత ఏడాది పాటు హౌస్‌సర్జన్‌గా పని చేశారు. 1969లో పాన్‌చౌరస్తా సమీపంలో ఆస్పత్రిని ప్రారంభించారు. ఈయన ప్రారంభించిన సమయంలో రూపాయి రుసుం తీసుకొని సేవలు చేసేవారు. క్రమంలో రూ.5, రూ.10 పెంచుతూ వచ్చారు. ప్రస్తుతం రూ.20 నుంచి రూ.50 తీసుకుంటున్నారు. ఎవరు ఎంతిస్తే అంత తీసుకొని వైద్య సేవలను అందిస్తున్నారు. ఇతర వైద్యులు ఫీజులు పెంచిన ఈయన మాత్రం రోగుల వద్ద డిమాండ్ చేయకుండా ఎంత సంతోషంగా ఇస్తే అంత తీసుకొని మెరుగైన సేవలను అందిస్తున్నారు. ఇప్పటికి ప్రతి రోజు 40 నుంచి 50 మంది రోగులు ఆస్పత్రికి సేవల నిమిత్తం వస్తారు. ఆయుర్వేదంతోపాటు అల్లోపతి వైద్య సేవలను కొనసాగిస్తున్నారు.

## ఇస్తే తీసుకుంటారు..


డా.రాజా నర్సింహారెడ్డి

ఈయన పేరు డా.రాజా నర్సింహారెడ్డి. ఎంబీబీఎస్ పూర్తి చేసి 37 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. పాత గ్రంథాలయం వద్ద ఈయన పరిచయం అక్కరలేని వ్యక్తి. వైద్యం కోసం వచ్చే వారు డబ్బులు ఇస్తే తీసుకుంటారు.. లేదంటే ఉచితంగానే సేవలు అందిస్తారు. రూ.2 రుసుంతో వైద్య సేవలు ప్రారంభించిన ఈయన ప్రస్తుతం రూ.100 రుసుం నిర్ణయించినప్పటికి అది డబ్బున్న వారికే. పేదలు ఇస్తే తీసుకుంటారు. లేదంటే ఉచితంగానే సేవలు అందిస్తున్నారు. అనవసరంగా మందులు రాయడం.. పరీక్షల కోసం పంపించడానికి ఈయన కూడా వ్యతిరేకం. ప్రతి రోజు 30 నుంచి 40 మంది రోగులు వైద్య సేవలు పొందేందుకు ఆస్పత్రికి వస్తున్నారు.

# ఉపాధ్యాయుల ఊరు.. ఊట్కూరు

| టీచర్లు | కానిస్టేబుళ్లు | ఆర్టీసీ కండక్టర్లు | ఆర్టీసీ డ్రైవర్లు | వ్యవసాయ అధికారులు | లాయర్లు | విద్యుత్తు, పంచాయతీ రాజ్‌శాఖ ఏఈలు |
|---|---|---|---|---|---|---|
| 300 | 50 | 30 | 30 | 10 | 30 | 10 |

- ఒకే బడిలో చదివి రాణింపు
- అంతా ప్రభుత్వ ఉద్యోగులే


ఊట్కూరులో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల

**ఊట్కూరు మండల కేంద్రం.. ఉద్యోగులకు నిలయంగా మారింది.. ఒకే పాఠశాల నుంచి చదివిన వందల మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. వీరిలో అధికంగా ఉపాధ్యాయులే సగానికి పైగా ఉంటారు.. పాఠశాల ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని అదే పాఠశాల్లో గురువులుగా బోధన చేసి మిగిలిన వారికి స్ఫూరిదాయకంగా నిలిచారు.**

**- న్యూస్‌టుడే, ఊట్కూరు**

ఊట్కూరు మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ వృత్తుల్లో రాణిస్తున్నారు. పాఠశాలల్లో చదివిన వారు రాజకీయ , ఉద్యోగ, ఉపాధ్యాయ రంగాల్లో రాణిస్తున్నారు. కొంత మంది రాష్ట్ర , జిల్లా స్థాయి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే నాయకులను అందించింది. రాష్ట్ర మంత్రి వర్గంలో పని చేసిన ఎల్కోటి ఎల్లారెడ్డి కూడా ఇక్కడి పూర్వ విద్యార్థే... మరో పూర్వ విద్యార్థి శంకరయ్య కర్ణాటక రాష్ట్రంలో యడ్యూరప్ప ప్రభుత్వం హయాంలో ఊట్కూరు మండలం నిడుగుర్తి గ్రామానికి చెందిన శంకరయ్య ఎమ్మెల్సీగా పని చేశారు. ఇదే పాఠశాలలో చదివిన జి.నింగిరెడ్డి జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్‌గా పని చేయగా, బుర్రి వెంకట్రామారెడ్డి ప్రముఖ న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఉన్నారు. ఇలా చాలా మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు.

## సమాజంలో గౌరవం..

ఊట్కూరు పాఠశాలను 1968 ప్రారంభించినప్పటి నుంచి ఎంతో మందిని ఉద్యోగులుగా, ప్రముఖ నాయకులుగా తీర్చిదిద్దింది. గతంలో ఉపాధ్యాయులుగా పని చేసిన ఎం.నర్సిరెడ్డి, గౌరప్ప, నర్సింహులు, తదితరుల్ని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు దాదాపు 300 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఇంకొందరు పోలీసు, ఆర్టీసీ, ఇంజినీరింగ్, వ్యవసాయశాఖ , న్యాయవాద తదితర రంగాల్లో ఉద్యోగులుగా రాణిస్తున్నారు. ఊట్కూరులో ఒక్కో ఇంట్లో ఇద్దరు , ముగ్గురు , నలుగురు చొప్పున ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల సమాజంలో ఉన్న గౌరవంతో చాలా మంది ఈ వృత్తికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం దాదాపు వందకు పైగా ఉపాధ్యాయ వృత్తి శిక్షణ పూర్తి చేసుకున్న వారి టీఎస్‌పీఎస్సీ నిర్వహించే పరీక్షకు సన్నద్ధమవుతున్నారు.



**ఆసక్తి పెంచుకున్నా..:** సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవాన్ని చూసి, నేను చిన్నతనంలోనే ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంచుకున్నా. లక్ష్య సాధన కోసం కష్టపడి చదివాను. ప్రస్తుతం ఊట్కూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాను. మాతో పాటు చదువుకున్న చాలా మంది ఉపాధ్యాయ వృత్తిలో , మా స్నేహితుడు సూర్యప్రకాశ్‌రెడ్డి జడ్పీటీసీగా కొనసాగుతున్నారు.

*- ఎం.లక్ష్మారెడ్డి, హెచ్‌ఎం, నిడుగుర్తి*



**అన్నిరంగాల్లో ఉన్నారు..:** ఊట్కూరు మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో చాలా మంది ఉపాధ్యాయ రంగంపై ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగ ప్రకటన వచ్చినప్పుడు ఆయా రంగాల్లో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. గ్రామంలో చాలా మంది ఉపాధ్యాయులుండటంతో ఉపాధ్యాయుల ఊరు అంటుంటారు. ఇదే పాఠశాలలో చదివిన నిడుగుర్తి గ్రామ విద్యార్థి శంకరయ్య కర్ణాటక రాష్ట్రంలో శంకరయ్య ఎమ్మెల్సీగా పని చేశారు. చాలా మంది రాజకీయంగా ఎదిగారు. మాతో పాటు చదివిన బుర్రి వెంకట్రామారెడ్డి, మునీర్ తదితరులు జిల్లా స్థాయిలో నాయకులుగా కొనసాగుతున్నారు.

*- జి.నింగిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్, ఊట్కూరు*

# కోట కవాతుకు పేట కుర్రాడు

- ఉమ్మడి జిల్లాల నుంచి ఒక్కరే
- గణతంత్ర పరేడ్‌కు పాలమూరు రత్నం

న్యూస్‌టుడే, నారాయణపేట పట్టణం

నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మేరాజ్‌పాషా జనవరి 26న గణతంత్ర దినోత్సవం కవాతుకు ఎంపికయ్యారు. పేట మండలం కొల్లంపల్లి గ్రామానికి చెందిన ఖాజాబీ, నజీర్ అహ్మద్‌లది పేద కుటుంబం. వీరికి ఉన్న ఏడుగురు సంతానంలో మేరాజ్‌పాషా పెద్ద కుమారుడు. కుటుంబానికి ఉన్న కొంత పొలంలో తండ్రి వ్యవసాయం చేస్తుండగా తల్లి బీడీ కార్మికురాలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పాషా పదో తరగతి వరకు చదివారు. ఇంటర్ అనంతరం స్థానిక సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి ఎన్‌సీసీలో కఠోర శిక్షణతో ఏ,బీ ధ్రువపత్రాలు సాధించారు.


గోల్కొండ పరేడ్‌లో పాల్గొన్న మేరాజ్‌పాషా (ఎడమ నుంచి కుడికి నాల్గో వ్యక్తి)

## సైనికాధికారి కావడమే లక్ష్యం..

ఎన్‌సీసీకి ఎంపిక కావడమే మొదట్లో గొప్పగా భావించా. ఎన్‌సీసీ అధికారులు అందించిన శిక్షణ నాలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందింపజేసింది. గవర్నరు, ముఖ్యమంత్రి, ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరం పాల్గొనడం గొప్ప అనుభూతి కలిగింది. దిల్లీ పరేడ్‌కు ఎంపిక కావడం జీవితంలో మర్చిపోలేను. ఇదే స్ఫూర్తితో సైనికాధికారిగా ఎదిగేందుకు పట్టుదలతో కృషిచేస్తా.

*- మేరాజ్‌పాషా, ఎన్‌సీసీ క్యాడెట్, నారాయణపేట*



## పక్షం రోజుల ప్రత్యేక శిక్షణ...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌సీసీ క్యాడెట్లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 116 మందిని దిల్లీ పరేడ్‌కు ఎంపిక చేశారు. రాష్ట్రంలో 31 జిల్లాల నుంచి 42 మంది ఎంపికయ్యారు. అందులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి పేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలకు చెందిన మేరాజ్‌పాషా ఒక్కరే ఉన్నారు. దిల్లీ పరేడ్‌కు ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థులకు హైదరాబాద్‌లో పక్షం రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రశంసలు ఇలా..

- మొదటిసారిగా 2017 జనవరి 26న హైదరాబాద్‌లో జరిగిన గవర్నర్ పరేడ్‌కు ఎంపికై ప్రతిభ చాటి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు.
- 2017 ఏప్రిల్ 24న ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరం (ఎస్ఎన్ఐసీ) లక్ష్య ద్వీప్‌లోని మినీకాయ్ ద్వీపంలో జరిగిన శిబిరానికి తెలంగాణ నుంచి పది మంది ఎంపిక కాగా అందులో ఒకడిగా ఉన్నారు. శిబిరంలో నిర్వహించిన పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభను చాటి అందరితో శభాష్ అనిపించుకున్నారు.
- 2017 ఆగస్టు 15న గోల్కొండలో జరిగిన ముఖ్యమంత్రి పరేడ్‌లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.

# దాతల స్ఫూర్తి.. తీరుతున్న దాహార్తి

## పాఠశాలల్లో శుద్ధజలం ప్లాంట్ల ఏర్పాటు

ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం తాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ఎందరో. ఎక్కిళ్లు పట్టినా గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితిలో.. కొందరు దాతలు విద్యార్థుల దాహార్తి తీరుస్తున్నారు. శుద్ధజలం ప్లాంటు ఏర్పాటు చేసి, తాగునీరు అందిస్తూ.. తమ దాతృత్వం చాటుకొంటున్నారు. ప్రధానంగా ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉన్న లింగాల మండలంలో శుద్ధజలం ప్లాంట్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

**- న్యూస్‌టుడే, లింగాల**

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1984-85 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు మిత్ర మండలిని ఏర్పాటు చేసుకొన్నారు. తాము చదివిన పాఠశాలలో విద్యార్థులు తాగునీటికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి, రూ.35 వేలతో శుద్ధజలం ప్లాంటు ఏర్పాటు చేసి, వారి దాహార్తి తీరుస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న 750 మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడుతోంది. ప్లాంటు ఏర్పాటు చేయక ముందు ఇంటి నుంచి బాటిళ్లలో నీళ్లు తెచ్చుకొనేవారు. ఇప్పుడు ఆ సమస్య తీరింది.

**ఎస్బీఐ అధికారుల తోడ్పాటు..:** లింగాల మండలంలోని అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో లింగాల ఎస్బీఐ అధికారులు ఏడాది కిందట నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సహాయ నిధి పేరుతో వారు చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలకు ఏదైనా సాయం చేస్తామని చెప్పడంతో ఉపాధ్యాయులు విద్యార్థుల తాగునీటి సమస్య గురించి వివరించారు. దీంతో బ్యాంకు అధికారులు రూ.10 వేలు వ్యయం చేసి, చిన్న శుద్ధజలం యంత్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 130 మంది విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కలిగింది.


లింగాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి యంత్రం

## పూర్వ విద్యార్థి ఔదార్యం..

లింగాల మండలం అంబడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రవిశంకర్ తాను చదివిన పాఠశాలకు ఏదైనా సాయం చేయాలని భావించారు. విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని తెలిసి, రూ.70 వేల వ్యయంతో నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.సుధాకర్‌లాల్ దీన్ని ప్రారంభించారు. ఈ యంత్రం ఏర్పాటుతో పాఠశాలలో సుమారు 330 మంది విద్యార్థుల దాహార్తి తీరుతోంది. ఇది వరకు పడిన ఇబ్బందులు తీరాయి.


నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డా.సుధాకర్‌లాల్ (పాతచిత్రం)



**నేను ఎదుర్కొన్న ఇబ్బందులు వద్దని..** నేను ఆ పాఠశాలలో చదువుతున్నప్పుడు తాగునీటికి చాలా ఇబ్బందులు పడ్డాం. ఇంటి నుంచి పాఠశాలకు వెళితే.. తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చే వరకు నీళ్లు ఉండేవి కావు. నేను ఎదుర్కొన్న ఇబ్బందులు విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతో తాగునీటి వసతి ఏర్పాటు చేశా. ఇక్కడ ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉండటంతో పిల్లలు చిన్న వయసులోనే అనారోగ్యం బారిన పడతారన్న అభిప్రాయంతో శుద్ధజలం యంత్రం ఏర్పాటు చేయించా.

*- నాగరవిశంకర్, అంబడిపల్లి (లింగాల)*



**దాతల ఔదార్యంతో తాగునీటి సమస్య తీరింది..:** పాఠశాలలో తాగునీరు లేక విద్యార్థులు నానా ఇబ్బందులకు గురయ్యారు. ఇంటి నుంచి బాటిళ్లలో తెచ్చుకొన్న నీళ్లు చాలా పొదుపుగా వాడుకొనేవారు. మధ్యాహ్న భోజనం చేశాక కూడా ఒకటి, రెండు గుటకలు తాగాల్సి వచ్చేది. దాతల సహకారంతో పాఠశాలలో తాగునీటి సమస్య తీరింది.

*- తాహెర్ పాషా, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీహెచ్‌ఎస్ అంబడిపల్లి*

# చిత్రకావ్యం.. కుంచె దివ్యం

**ఆకట్టుకుంటున్న ప్రకృతి అందాలు**

**బొమ్మలు గీయడంలో విద్యార్థి ప్రతిభ**

**ప్రముఖులకూ బహూకరణ**

మదిలో మెదిలే భావాలకు కుంచె తోడైతే అద్భుత చిత్రాలను గీయొచ్చు. కళాకారుల మనసుల్లో మంచి ఆలోచనలు ఊపిరి పోసుకుంటే ప్రకృతి అందాలు చిత్రకావ్యమై నిలుస్తాయి. బిజినేపల్లి మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థి తన కుంచెతో అద్భుత చిత్రాలను గీస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆ విద్యార్థి ఓ వైపు చదువుతూనే మరో వైపు మనసును కట్టిపడేసే చిత్రాలను గీస్తుండటం అబ్బురపరుస్తోంది.

**- న్యూస్‌టుడే, బిజినేపల్లి**



ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన కావ్యశ్రీ అనే విద్యార్థి బిజినేపల్లి మండలం వట్టెంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో పదకొండో తరగతి(ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం) చదువుతోంది. ఎంపీసీ విభాగానికి చెందిన ఈ విద్యార్థిని తన సృజనాత్మకతను పదునుపెట్టి అందరి మనసులను కట్టిపడేసేలా చిత్రాలను గీస్తోంది. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన కావ్యశ్రీకి చిన్న నాటి నుంచి బొమ్మలు గీయడమంటే ఆసక్తి. చిన్ననాట తన కుటుంబ సభ్యులతో కలిసి కావ్యశ్రీ పంట పొలాలకు వెళ్తుండేది. అక్కడ కనిపించే ప్రకృతి చిత్రాలను కాగితంపై ఆవిష్కరించాలని కలలు కనేది. ఆరో తరగతిలో ఆమె మొదట బొమ్మను వేయడం ప్రారంభించింది. మనసులో ఉదయించే భావాలు, ప్రకృతి చిత్రాలను సాక్షాత్కరించేలా పెన్ను, పెన్సిల్‌తో కాగితంపై బొమ్మలను గీస్తోంది. ఇలా.. ప్రారంభమైన ఆమె చిత్రకళా నైపుణ్యం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో అడుగుపెట్టగానే పరిపూర్ణంగా మారింది. వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో చదవడానికి ఎంపికైన కావ్యశ్రీకి ఇక్కడి చిత్రకళకు సంబంధించిన ప్రత్యేక అధ్యాపకుడి మెలకువలు తోడయ్యాయి. విద్యార్థి కావ్యశ్రీ ప్రతిభను గుర్తించిన విద్యాలయం అధ్యాపకుడు ఆమెలోని చిత్రకళకు మరింత పదును పెట్టారు. క్రమంగా కుంచెతో ఆకట్టుకునేలా బొమ్మలు వేస్తూ అందరినీ అబ్బురపరుస్తోంది. ఇప్పటి వరకు ఆమె కుంచె నుంచి అడవుల్లోని కొండల నుంచి జాలువారుతున్న జలపాతాలు, కరవుతో తల్లడిల్లుతున్న ఓ పల్లె దుస్థితి, మంచుకొండల్లోని ప్రకృతి అందాలు, వాగుతీరాన పల్లె సోయగాలు, చెట్లు, పూల అందాలు, సామాన్యుడి భావాలు పురుడుపోసుకొన్నాయి. ఈమె గీసిన చిత్రాలను వివిధ సందర్భాల్లో కలెక్టర్, ఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు బహూకరించారు. తనలోని చిత్రకళానైపుణ్యంపై విద్యార్థి కావ్యశ్రీ మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టిపెరిగిన నాకు చిన్నప్పటి నుంచి ప్రకృతి అంటే ఇష్టమన్నారు. ప్రకృతి అందాలు, కరవు పరిస్థితులను బొమ్మల రూపంలో ఆవిష్కరించడమంటే ఆసక్తి అని చెప్పారు. అధికారులు ప్రోత్సహిస్తే ఉమ్మడి పాలమూరు కీర్తిప్రతిష్ఠలను జాతీయస్థాయిలో ఇనుమడింపజేస్తానన్నారు.

కావ్యశ్రీ కుంచె నుంచి జాలువారిన చిత్రాలు







# హాయ్ బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

# ఎన్నెన్నో గుర్తులు!




## హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.




## జీవి కొంచెం... ఆయువు ఘనం!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏదిఏమైనా భలే జీవి కదూ!






## కొత్త కొత్త చాక్లెట్!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.




## గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.







## ఆకు కాదిది జీవి..

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.




## పే...ద్ద ఫెర్రిస్ వీల్!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

## ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.




## ఎంత పనిచేసింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

# మహిళ దారుణహత్య

## భర్తపైనే అనుమానాలు ● ప్రమాదంలో అతనూ మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు
విజయలక్ష్మి (పాతచిత్రం)

**● రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ వద్ద జాతీయ రహదారి పక్కన విజయలక్ష్మి (38) అనే మహిళను దారుణంగా హత్య చేశారు. చంపిన తరవాత మొహంపై పెట్రోలు పోసి నిప్పంటించారు. శుక్రవారం ఈ హత్యోదంతం వెలుగులోకి వచ్చింది.**

**● నవాబుపేట మండలం రేకుల చౌడాపూర్ వద్ద గురువారం అర్ధరాత్రి విద్యుత్తు స్తంభాన్ని ద్విచక్రవాహనం ఢీకొనడంతో బీఎస్ఎఫ్ జవాన్ భీమ్లానాయక్ (42) మృతి చెందాడు.**

ఈ రెండు సంఘటనల్లో మృతి చెందినవారు భార్యాభర్తలు. విడిగా ఉంటున్నారు. జీవనభృతి కేసు నడుస్తోంది. భీమ్లానాయక్ ప్రమాదానికి గురై మృతి చెందిన ప్రాంతంలో విజయలక్ష్మికి చెందిన చరవాణి, పర్సు దొరికాయి. దీంతో కేసుతో ఇబ్బంది పెడుతున్న భార్యను భీమ్లానాయక్ కడతేర్చి హడావుడిలో ప్రమాదానికి గురై మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధరణకు వచ్చారు. దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

**– (న్యూస్‌టుడే), మహబూబ్‌నగర్ నేరవిభాగం, రాజాపూర్, నవాబుపేట**

మహబూబ్‌నగర్ రెండో ఠాణా సీఐ రాజు కథనం ప్రకారం.. నవాబుపేట మండలం కొల్లూరు గ్రామ పంచాయతీలోని రంగంబాయి తండాకు చెందిన భీమ్లానాయక్ బీఎస్ఎఫ్ జవానుగా పని చేస్తున్నాడు. ఈయనకు వరంగల్‌కు చెందిన విజయలక్ష్మితో 22 ఏళ్ల క్రితం పెళ్లయింది. మూడేళ్ల తరవాత సమీప ఎర్రవడక తండాకు చెందిన సాలిబాయిని రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో విజయలక్ష్మి జీవనభృతి కోసం కేసు పెట్టింది. కోర్టు నెలకు రూ.2 వేలు జీవనభృతి ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఇటీవల కాలంలో అతను జీవనభృతి ఇవ్వడం లేదు. దీంతో విజయలక్ష్మి మళ్లీ కోర్టును ఆశ్రయించగా వారెంటు జారీ అయింది. గురువారం మహబూబ్‌నగర్ కోర్టుకు వచ్చిన భీమ్లానాయక్, విజయలక్ష్మి సాయంత్రం వరకు మహబూబ్‌నగర్‌లోనే ఉన్నారు. తాము రాజీ చేసుకోవడానికి మాట్లాడుకుంటామని వెంట వచ్చిన బంధువులకు చెప్పి పంపించి వేశారు. గురువారం అర్ధరాత్రి నవాబుపేట మండలం రేకులచౌడాపూర్ వద్ద విద్యుత్తు స్తంభాన్ని ద్విచక్రవాహనం ఢీకొనడంతో భీమ్లానాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలంలో చరవాణి, ఆడవారు ఉపయోగించే పర్సు లభించడంతో పోలీసులు అవి ఎవరివన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

● శుక్రవారం విజయలక్ష్మి సోదరుడు విస్లావత్ రాములు కోర్టు కేసు కోసం వచ్చిన తమ సోదరి అదృశ్యమైందని మహబూబ్‌నగర్ రెండో ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు భీమ్లానాయక్‌ను అనుమానించారు. ప్రమాదంలో అతను మృతి చెందిన స్థలంలో చరవాణి, మహిళ పర్సు లభించడంతో అవి విజయలక్ష్మివేనా అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఇంతలో శనివారం ఉదయం రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ వద్ద మహిళ మృతదేహాన్ని గుర్తించారు. మొహంపై పెట్రోలు పోసి నిప్పంటించడంతో కాలిపోయింది. సంఘటన స్థలంలో బీరు సీసాలు ఉన్నాయి. విజయలక్ష్మి అదృశ్యం కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఆమె కుటుంబసభ్యులను పిలిపించగా విజయలక్ష్మియేనని గుర్తించారు.

● దీంతో భీమ్లానాయక్ కేసుతో ఇబ్బంది పెడుతుందని ఆమెను చంపి హడావుడిగా వెళ్తూ చనిపోయాడని ప్రాథమిక నిర్ధరణకు వచ్చారు. కేసుతో ఇబ్బంది పెడుతోందని భార్యను హతమార్చడానికి ముందే నిర్ణయించుకున్న అతను రాజీ కోసం మాట్లాడుకుంటామని బంధువులను పంపించినట్లు అనుమానిస్తున్నారు. ద్విచక్రవాహనంపై రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ వద్దకు తీసుకెళ్లిన అతను అక్కడే భార్యతో కలిసి మద్యం తాగినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అక్కడే ఆమెను హతమార్చి మొహంపై బండరాయితో మోది పెట్రోలు పోసి తగలపెట్టాడు. అనంతరం తన స్వగ్రామమైన రంగంబాయి తండాకు ద్విచక్ర వాహనంపై వెళ్తూ హడావుడిలో ప్రమాదానికి గురై మృతిచెందాడని పోలీసులు భావిస్తున్నారు. భీమ్లానాయక్ రెండోభార్య సాలిబాయికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబ్‌నగర్ రెండో ఠాణా సీఐ రాజు తెలిపారు. రాజాపూర్ సంఘటన స్థలాన్ని మహబూబ్‌నగర్ రెండో ఠాణా సీఐ రాజు, మహబూబ్‌నగర్ గ్రామీణ సీఐ పార్థసారథి, స్థానిక ఎస్ఐ మల్లారెడ్డి, నవాబుపేట్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు.



రాజాపూర్ సంఘటన స్థలంలో ఉన్న మద్యం బాటిళ్లు, బండరాయి, చెప్పులు

# ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడి మృతి

**కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన అల్లాజీ(22) అనే యువకుడు ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ముకురాల శివారులోగల కేఎల్ఐ కాల్వలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తాండ్ర గ్రామానికి చెందిన అల్లాజీ ముకురాల గ్రామంలో తమ బంధువుల ఇంట్లో జరిగిన విందుకు వచ్చాడు. భోజనం చేసిన తర్వాత శుక్రవారం అర్ధరాత్రి అనంతరం మరో యువకునితో కలిసి తన ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ శివారులో కేఎల్ఐ కాల్వ బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డును తవ్వి పక్క నుంచి దారిని మళ్లించారు. దాన్ని గమనించకుండా నేరుగా వెళ్లడంతో అందులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం వెనక కూర్చున్న మరో యువకునికి స్వల్పగాయాలయ్యాయి. మృత దేహాన్ని శనివారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించారు. రోడ్డుపై మరమ్మతులు చేస్తున్న గుత్తేదారు ఎలాంటి హెచ్చరికల నామఫలకాలను, వేగ నియంత్రణ కట్టలు ఏర్పాటుచేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, దీనికి బాధ్యత వహించి గుత్తేదారు పరిహారం చెల్లించాలని మృతుని బంధువులు డిమాండ్ చేశారు. ప్రమాదంపై ఠాణాలో మృతుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ప్రమాద స్థలానికి సీఐ మల్లికార్జున్‌రెడ్డి, ఇంఛార్జు ఎస్ఐ బాలకృష్ణ చేరుకుని సంఘటన తీరును పరిశీలించారు.



అల్లాజీ మృతదేహం

## ఏమ్నోన్‌పల్లి శివారులో వ్యక్తి..

**ధన్వాడ :** ధన్వాడ మండలంలోని ఏమ్నోన్‌పల్లి శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని ధన్వాడ ఎస్ఐ జానకి రాంరెడ్డి తెలిపారు. సికింద్రాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన జోగేశ్వర్‌రావు(57) రాయచూర్ నుంచి వాహనంలో హబ్సిగూడకు వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. వాహనం కుడి భాగంలో వెనుక వైపు ఉన్న టైర్ డిస్క్ విరగడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు

# ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే :** పట్టణంలోని రాధాకృష్ణ కాలనీలో నివాసముంటున్న సిరాజ్(18) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి అనంతరం రాత్రి చోటు చేసుకుంది. సీఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రాధాకృష్ణ కాలనీకి చెందిన సిరాజ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత సమయం అయినతరవాత కుటుంబ సభ్యులు గమనించి కిందకు తీశారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

### టీ కాచుకుందామనుకొంటే..

# మృత్యువు కాటేసింది

## కట్టెలపొయ్యి వెలిగిస్తుండగా మంటలంటుకొని బాలిక మృతి

**శ్రీనగర్‌కాలని (నాగర్‌కర్నూల్), న్యూస్‌టుడే :** తలనొప్పిగా ఉండటంతో కాసింత ఉపశమనం కోసం ఆ బాలిక టీ కాచుకోవాలనుకొంది. కట్టెలపొయ్యిలో కిరోసిన్ పోసి నిప్పంటించేక్రమంలో ప్రమాదవశాత్తు మంటలు శరీరానికి అంటుకోవడంతో మృత్యువు కాటేసింది. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలో శనివారం చోటుచేసుకొంది. గ్రామస్థులు, ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన కొమిరె నర్సింహా, చిట్టెమ్మ దంపతుల రెండో సంతానమైన రాణి(16) గ్రామంలోనే 9వ తరగతి వరకు చదివి మధ్యలో ఆపేసింది. ప్రస్తుతం ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా.. ఇంట్లో ఒక్కతే ఉన్న రాణి తలనొప్పిగా ఉండటంతో టీ కాచుకోవాలనుకొంది. మంట కోసం కట్టెలపొయ్యిలో కిరోసిన్‌ను పోసింది. పొయ్యిని వెలిగించే క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు ఆమె శరీరానికి అంటుకొన్నాయి. మంటల ఉధ్ధృతిని తాళలేక అరవడంతో చుట్టుపక్కల వారు గమనించి చికిత్సకోసం ఆమెను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే బాలిక శరీరం 90 శాతం వరకు కాలిపోయింది. ప్రథమ చికిత్స చేస్తుండగా రాణి మరణించిందని వైద్యులు చెప్పారు. ఈ ప్రమాదంపై బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. బాలిక మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.



రాణి (పాతచిత్రం)

## చరవాణి దొంగల రిమాండ్

**మక్తల్, న్యూస్‌టుడే :** మక్తల్‌లో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఓ ఉద్యోగి నుంచి సెల్‌ఫోన్ దొంగిలిస్తుంటే పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.. ఎస్ఐ చెప్పిన వివరాల ప్రకారం ఇలా.. గుంటూరు జిల్లా వడ్లమూడికి చెందిన దుర్గాప్రసాద్, నాని, రామాంజనేయులు అనే ముగ్గురు యువకులు గతంలో హైదరాబాద్, నంద్యాల, గుంటూరు జిల్లా చేబ్రోలులో దొంగతనం కేసులో నిందితులు అని ఎస్సై తెలిపారు. ఈ ముగ్గురు నిందితులను రిమాండ్‌కు పంపించామన్నారు.

# అత్యాశతోనే అడ్డదారి తొక్కారు..

## నకిలీ తాళాలతో బైక్‌లు దొంగలించే ముఠా అరెస్టు

**మక్తల్ , న్యూస్‌టుడే :** కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో ముగ్గురు యువకులు ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాలు దొంగిలించి అమ్ముతున్న ముఠాను మక్తల్ పోలీసులు ఛేదించారు. ఈ చోరీ ఉదంతం వివరాలను ఎస్సై వెంకటేశ్వర్ల కథనం మేరకు ఇలా .. మండలంలోని మాద్వార్ గ్రామానికి చెందిన రమేష్, టేకులపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ , మంథన్‌గోడ్ గ్రామానికి చెందిన కృష్ణ ముదిరాజ్‌కు పరిచయం ఏర్పడిందన్నారు. ఆనంద్, రమేష్ ప్రైవేటులో పనిచేస్తుంటే చాలీచాలని జీతం వస్తుందని డబ్బు సంపాదించాలనే ఆశతో తాము హైదరాబాద్ నుంచి ద్విచక్రవాహనాలు అపహరించి తీసుకొస్తామని, మక్తల్‌లో కృష్ణ ముదిరాజ్ అమ్మిపెట్టాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరు దొంగిలించి అమ్మిన వాహనాల డబ్బును ముగ్గురు పంచుకునే వారని ఎస్సై తెలిపారు. మాద్వార్‌కు చెందిన రమేష్ గ్రామానికి వచ్చిన ప్రతిసారి వేరే ద్విచక్ర వాహనాల్లో సంచరిస్తుంటే అనుమానం వచ్చి శుక్రవారం పట్టుకొని విచారించామన్నారు. దీంతో ఈ ముగ్గురు కలిసి హైదరాబాద్‌లో హోటళ్ల ముందు, ఇళ్ల ముందు నిలిపిన ద్విచక్ర వాహనాలను నకిలీ తాళాలతో తీసుకొచ్చి అమ్ముతున్న ఉదంతం బయటపడిందన్నారు. రమేష్ ఇచ్చిన సమాచారంతో కృష్ణముదిరాజ్ ఇంటి వద్ద నాలుగు ద్విచక్ర వాహనాలను, రమేష్ ఇంటి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ వాహనాల విలువ రూ.2 లక్షలు ఉంటుందని నిందితులను అరెస్టు చేసి శనివారం సాయంత్రం రిమాండ్‌కు పంపించామని ఎస్సై తెలిపారు.



స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు.. నిందితులతో పోలీసులు

# తీగపై దుస్తులు ఆరేస్తుండగా.. విద్యుదాఘాతంతో మహిళ మృతి



పద్మమ్మ మృతదేహం

**తిమ్మాజీపేట, న్యూస్‌టుడే :** ఇంట్లో బండలు తుడిచిన గుడ్డను తీగపై ఆరేస్తుండగా విద్యుదాఘాతంతో ఓ మహిళ మృతిచెందిన సంఘటన ఇది. తిమ్మాజిపేట మండలంలోని చేగుంట గ్రామంలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకొంది. ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట గ్రామానికి చెందిన పద్మమ్మ (38) అనే మహిళ శనివారం ఉదయం ఇంట్లో నేలపైగల బండలను తుడిచింది. తుడిచిన గుడ్డను ఇంటిఎదుటగల అల్యూమినియం తీగపై ఆరేస్తుండగా.. ఆ తీగకు విద్యుత్తు ప్రసారమైంది. విద్యుదాఘాతంతో ఆ మహిళ ఒక్కసారి కిందపడిపోయింది. అక్కడే ఉన్న భర్త కొండయ్య గమనించి పరిశీలించగా.. అప్పటికే పద్మమ్మ మరణించింది. ఇంటి పైకప్పులోని ఇనుప చువ్వకు కట్టిన విద్యుత్తు తీగ ద్వారా అల్యూమినియ తీగకు విద్యుత్తు ప్రసరించడంతో గుడ్డను ఆరేస్తుండగా విద్యుతాఘాతంతో మహిళ మృతి చెందిందని ఎస్సై చెప్పారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం జడ్చర్ల ఆసుపత్రికి పంపినట్టు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. అప్పటివరకు అందరితో మాట్లాడిన పద్మమ్మ అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాదం అలుముకొంది.

## వట్టెం జలాశయంలో టిప్పర్ డ్రైవర్ మృతి

**బిజినేపల్లి :** వట్టెం జలాశయ నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న టిప్పర్ డ్రైవర్ విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఈ సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. బిజినేపల్లి మండలంలోని కారుకొండ గ్రామ శివారులో వట్టెం జలాశయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన లవకుశశర్మ(28) అనే కార్మికుడు ఆ పనులకోసం ఏర్పాటుచేసిన టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి జలాశయ పనుల కోసం లవకశుశర్మ టిప్పర్‌తో మట్టిని తరలిస్తున్నాడు. ఈ మట్టిని ఎత్తిపోసే క్రమంలో ఆయన 11 కేవీ విద్యుత్తు తీగలను గమనించలేదు. మట్టిని కింద పోయడానికి టిప్పర్ వెనకగల బాడీని పైకెత్తడంతో 11 కేవీ విద్యుత్తు తీగలు టిప్పర్ బాడీకి తాకాయి. దీంతో టిప్పర్‌కు విద్యుత్తు ప్రవహించి లవకుశశర్మ విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జార్ఖండ్‌లోని తన స్వగ్రామానికి తరలించారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటామని సంబంధిత గుత్తేదారు సంస్థ తెలిపింది.

# 2017 క్రీడలు

# ప్రతిభ

**15 జులై**



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

**29 అక్టోబరు**



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

## పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

### జనవరి

**8:** చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

**22:** భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

**28:** ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

### ఫిబ్రవరి

**7:** జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

**12:** భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

### మార్చి

**7:** మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

### ఏప్రిల్

**2:** ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

**23:** మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

**30:** భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

### మే

**6:** అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

**21:** ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

**28:** దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

### జూన్

**4:** తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

**10:** ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

**18:** ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

**10 ఫిబ్రవరి**



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

**1 మార్చి**

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

### జులై

**9:** భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

**15:** వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

**23:** మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

**24:** యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

### ఆగస్టు

**6:** లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

**17:** బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

**27:** ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

### సెప్టెంబరు

**5:** వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

**7:** కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

**10:** యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

**17:** కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

### అక్టోబరు

**22:** ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

**28:** భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

**30:** బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

### నవంబరు

**5:** మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

**8:** జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

**27:** భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

### డిసెంబరు

**8:** ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

**27:** దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

**28:** సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

# 2017 పర్యటనలు

### జనవరి

**7:** ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

**11:** భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

### ఫిబ్రవరి

**21:** అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

### మార్చి

**6:** ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

**7:** ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

### ఏప్రిల్

**8:** బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

**10:** భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

**28:** సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

### మే

**11:** ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**31:** ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

### జూన్

**1:** మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

**3:** ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

**9:** కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

**24:** ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

**27:** మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

### జులై

**5:** ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

**7:** జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

### ఆగస్టు

**24:** నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

**31:** స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

### సెప్టెంబరు

**4:** చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

**12:** బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

**14:** రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

### అక్టోబరు

**4:** రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

**24:** అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

**30:** ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

### నవంబరు

**1:** భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

**13:** మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

**14:** మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

### డిసెంబరు

**13:** కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

**23:** రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

**1 ఏప్రిల్**

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



**30 మే**

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



**6 సెప్టెంబరు**

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



**5 అక్టోబరు**

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.



*Beesula Rajaiah, Mahadevpur*

**Q:** Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

**A:** 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

# VOCABULARY




**1. Expedite =** Speed up. (వేగవంతం చేయడం)

**Eg:** The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

**Eg:** The progress of the work on the bridge has slowed down.

**2. Interrupt =** To cause a break (అంతరాయం కలిగించడం).

**Eg:** To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

**Eg:** They continued the programme without any interruption.

**3. Sedentary =** Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

**Eg:** A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

**Eg:** A police constable's job is mobile.

**4. Transparent =** a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

**Eg:** Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

**Eg:** His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

**5. Adequate =** Enough (చాలినంత)

**Eg:** He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

**Eg:** His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

**మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...**

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

**Email your questions to:**
**pratibhadesk@eenadu.net**

# Wish strongly for something...

## SPOKEN ENGLISH
## ఆంగ్లభాషణ 972

*Chinna Gowd*

**Q:** Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

**A:** 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

**Eg:** Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.




*Kaja Syamala*

**Q:** Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

**A:** We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

*Raju Surla*

**Q:** Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

**A:** 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

**Eg:** The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

**Eg:** Having lost his parents he is dying for parental love.

# Grammar & Usage




In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

**Eg:** a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.

తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

# పూర్తిస్థాయిలో విచారణ జరపాలి


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తు న్న బంధువులు

**జంగమయ్యపల్లి(నవాబ్‌పేట), న్యూస్‌టుడే :** జంగమాయపల్లి గ్రామ శివారులో ఈనెల 26న జరిగిన కారు దగ్ధమై వ్యక్తి సజీవ దహనం అయిన సంఘటనకు సంబంధించి మృతుడి భార్య మాణిక్యమ్మ శనివారం సంఘటన స్థలాన్ని డీబీ ఎస్‌యూ నాయకులతో కలిసి సందర్శిం చారు. అక్కడే భోరున విలపించారు. తన భర్తను కనీసం సమాధి చేసుకోడా నికి వీలుకాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి భార్య రజనియే హత్య చేయించి ఉంటుందని ఆరోపిం చారు. ఈ విషయమై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనం తరం భర్త అస్తికలను సేకరించారు. డీబీ ఎస్‌యూ నాయకులు ఆనంద్, బాలయ్య, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో 18 బోర్లు జప్తు

**పోలేపల్లి(జడ్చర్ల గ్రామీణం), న్యూస్‌టుడే :** ఫార్మా కంపెనీలకు వ్యవసాయ బోర్ల నుంచి అక్రమంగా నీటిని తరలించి కొందరు సొమ్ము చేసుకుంటూ సహజ వన రులను కొల్లగొడుతున్నారని కొందరు యువకులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి రామచంద్రారావు అలాంటి బోర్లను జప్తు చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శికి ఈనెల 5న ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహశీల్దార్ లక్ష్మీనారా యణ తాఖీదులు జారీ చేసి 15 రోజుల గడువు అనం తరం బోర్లను జప్తు చేయాలని ఆదేశించారు. దీంతో శనివారం ఆర్‌ఐ రఘు, వీఆర్వో నర్సిములు, పంచా యతీ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు గ్రామంలో అక్రమంగా నీటి అమ్మకాలు చేస్తున్న బోర్లను జప్తు చేశారు. హైకోర్టు ఆదేశాలు, వాల్టాచట్టం ప్రకారం బోర్లు జప్తు చేశామని, మరి కొందరికి తాఖీదులు జారీ చేసినట్లు జడ్చర్ల తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

**మధ్యాహ్నం**

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

**సాయంత్రం**

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

**రాత్రి**

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

## ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్ '

రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

## ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

## ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

**SVBC (TTD)** — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

**భక్తి TV** — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

**ZEE తెలుగు** — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

**మా (Star Maa)** — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

**GEMINI** — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

**HBO** — ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడగాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి. ఐ. జో :రిటాలియేషన్.

**STAR MOVIES** — **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

**PIX** — ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

**StarGOLD** — ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

---

**అన్నదాతలో...** రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ-అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

**రైతేరాజు**

**టొమాటోలో నులిపురుగుల నివారణ:** డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

# వరినారు పెంపకంలో జాగ్రత్తలు

యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.



**విత్తనశుద్ధి:** కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

**ఎరువుల యాజమాన్యం:** రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

# వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

**సమాధానాలు**

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

# ఫోర్ల జోరు.. సిక్సర్ల హోరు

- సీనియర్స్ ఫైనల్స్‌కు ఎస్వీడీసీ మహబూబ్‌నగర్ జట్టు
- 'ఈనాడు-ఛాంపియన్ క్రికెట్ కప్-2017' టోర్నీ




వాసవి డిగ్రీ కళాశాల, మాచారం జట్ల మధ్య పోరు

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** నారాయణ విద్యా సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న స్ప్రైట్ 'ఈసీసీ కప్ -2017' టోర్నీలోని మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్నాయి. క్రీడాకారులు తమలోని క్రీడా నైపుణ్యాలకు పదును పెడుతూ రాణిస్తున్నారు. మైదానం నలువైపులా ఫోర్లు.. సిక్సర్లు కొడుతూ రక్తి కట్టిస్తున్నారు.. శనివారం మహబూబ్‌నగర్ పిల్లల మర్రి ఎండీసీఏ మైదానంలో అయిదు పోటీలను నిర్వహించారు. సీనియర్స్ సెమీ ఫైనల్స్‌లో స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు ఎంఏఎల్‌డీ కళాశాల (గద్వాల)పై విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించింది.

**57 పరుగుల తేడాతో ఎంఏఎల్‌డీ ఘనవిజయం...:** ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల (గద్వాల) జట్టు వీఆర్‌కే డిగ్రీ కళాశాల (జడ్చర్ల)పై 57 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎంఏఎల్‌డీ జట్టు నిర్ణీత ఓవర్లలో 70/4 పరుగులు చేసింది. అనంతరం వీఆర్‌కే జట్టు నిర్ణీత ఓవర్లలో 13/9 పరుగులు మాత్రమే చేసి ఘోర పరాజయం పాలైంది. ఎవరూ రెండంకెల స్కోరు నమోదు చేయలేకపోయారు. 3 వికెట్లు తీసిన శ్రీకాంత్ (ఎంఏఎల్‌డీ)కి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.


శ్రీకాంత్ (ఎంఏఎల్‌డీ)

**శాంతినగర్‌పై గద్వాల విజయం :** ఎంఏఎల్‌డీ (గద్వాల) జట్టు శ్రీనివాస డిగ్రీ కళాశాల (శాంతినగర్)పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎంఏఎల్‌డీ జట్టు నిర్ణీత ఓవర్లలో 60/3 పరుగులు చేసింది. అనంతరం శ్రీనివాస జట్టు నిర్ణీత ఓవర్లలో 43/5 పరుగులు మాత్రమే చేసి ఓడింది. 3 వికెట్లు తీసిన నరేశ్ (ఎంఏఎల్‌డీ)కి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.


నరేశ్ (ఎంఏఎల్‌డీ)

**స్విట్స్‌పై ఎంఏఎల్‌డీ :** ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల (గద్వాల) జట్టు స్విట్స్ ఇంజినీరింగ్ కళాశాల (చౌదర్‌పల్లి)పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన స్విట్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో 53/3 పరుగులు చేసింది. అనంతరం ఎంఏఎల్‌డీ జట్టు 7.2 ఓవర్లలో 55/5 పరుగులు చేసి విజయం సాధించింది. 27 పరుగులు చేసిన రంజిత్ (ఎంఏఎల్‌డీ)కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.


రంజిత్‌కుమార్‌రెడ్డి (ఎంఏఎల్‌డీ)

**మాచారంపై వాసవి గెలుపు :** వాసవి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల (మాచారం) జట్టు వాసవి డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్)పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన వాసవి డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లలో 58/3 పరుగులు చేసింది. అనంతరం మాచారం జట్టు 7.2 ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 59 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించింది. 33 పరుగులు చేసిన సాయికుమార్ యాదవ్ (వాసవి మాచారం)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.


సాయికుమార్ యాదవ్ (వాసవి మాచారం).


సెమీస్‌లో తలపడుతున్న ఎస్వీడీసీ, ఎంఏఎల్‌డీ జట్లు


ఫైనల్‌కు చేరిన ఎస్వీడీసీ జట్టు

**ఫైనల్స్‌కు ఎస్వీడీసీ జట్టు :** స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల (గద్వాల) జట్టుపై 6 వికెట్ల తేడాతో నెగ్గి సీనియర్స్ విభాగంలో ఫైనల్స్‌కు చేరింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఏఎల్‌డీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 68/4 పరుగులు చేసింది. అనంతరం ఎస్వీడీసీ జట్టు 9.3 ఓవర్లలో 71/4 లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్స్‌కు చేరింది. 32 పరుగులు సాధించిన అలీం (ఎస్వీడీసీ)కి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.


అలీం (ఎస్వీడీసీ)

## నేటి మ్యాచ్‌లు...

- జేపీఎన్ ఇంజినీరింగ్ కళాశాల, ధర్మాపూర్ × ఎస్వీఎం డిగ్రీ కళాశాల, గద్వాల 8 గంటలకు
- డా.బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల, జడ్చర్ల × వాసవి ఫిజికల్ ఎడ్యుకేషన్, మాచారం 10 గంటలకు
- మొదటి మ్యాచ్ విజేత × రెండో మ్యాచ్ విజేత 12 గంటలకు
- వికాస్ డిగ్రీ కళాశాల, ఆత్మకూర్ × శ్రీవాణి డిగ్రీ కళాశాల, వనపర్తి 2 గంటలకు
- విశ్వవికాస్ డిగ్రీ కళాశాల, నాగర్‌కర్నూల్ × 2 గంటల మ్యాచ్ విజేత 4 గంటలకు

## రేపటి మ్యాచ్‌లు..

- పీహెచ్‌ఆర్ఎం డిగ్రీ కళాశాల మ.నగర్ × కృష్ణవేణి డిగ్రీ కళాశాల, కల్వకుర్తి 8 గంటలకు
- శ్రీవిద్య డిగ్రీ కళాశాల, కొత్తకోట × మొదటి మ్యాచ్ విజేత, 10 గంటలకు
- 31వ తేదీ 12 గం. మ్యాచ్ విజేత × 31వ తేదీ 4 గం. మ్యాచ్ విజేత 12 గంటలకు
- ఎస్వీడీసీ పీజీ కళాశాల, మ.నగర్ × రెండో మ్యాచ్ విజేత 2 గంటలకు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వనపర్తి × హాసిని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, కొల్లాపూర్ 4 గంటలకు

## 20న జడ్పీ సర్వసభ్య సమావేశం

**మహబూబ్‌నగర్ పట్టణం :** జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో జనవరి 20న జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈవో డి.కొమురయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్తు సభ్యులైన జడ్పీటీసీలు, ఎంపీపీలతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## క్రాస్‌కంట్రీలో జిల్లాకు రెండు స్వర్ణాలు


విద్యార్థిని అభినందిస్తున్న డీవైఎస్‌వో

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** భద్రాద్రి కొత్తగూడెలంలో ఈ నెల 29న నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ పోటీల్లో జిల్లాకు రెండు స్వర్ణాలు వరించాయి. శనివారం డీఎస్‌ఏ కార్యాలయంలో డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి క్రీడాకారులను అభినందించారు. అండర్-18 బాలుర విభాగంలో చంద్రకాంత్, బాలికల్లో మహేశ్వరి పసిడి పతకాలు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో శిక్షకులు ఆనంద్, సునీల్‌కుమార్, సాదిఖ్, జగదీశ్ పాల్గొన్నారు.

## శ్రమ వెన్నంటే విజయం

ఘనంగా జేపీఎన్ పాలిటెక్నిక్ విద్యార్థుల స్వాగతోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుసూదన్

**మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే :** విజయం విద్యార్థుల శ్రమపై ఆధారపడి ఉంటుందని ప్రపంచ బ్యాంకు సలహాదారు, ప్రవాస భారతీయుడు కె.మధుసూదన్ అన్నారు. జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన పాలిటెక్నిక్ విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాధ్యత ఎరిగి చదువుకున్న విద్యార్థులే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు కొత్తవారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధించిన ఎంప్లాయబిలిటీ స్కిల్స్ త్రో క్రికెట్ అనే పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయవాది మనోహర్‌రెడ్డి, కళాశాల ఛైర్మన్ కెఎస్.రవికుమార్, ప్రిన్స్‌పాల్ డా.లింగన్‌గౌడ కులకుర్ణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పాల్ వీఈ.చంద్రశేఖర్, ఐఐటీ కళాశాల డైరెక్టర్ అఫ్సర్‌పాషా, టాస్క్ ప్రతినిధి చాల్స్ రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.


## అమెరికా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీకి పీయూ విద్యార్థి ఎంపిక

**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** అమెరికా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసేందుకు పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థి సుజిత్‌రెడ్డి ఎంపిక అయ్యారు. న్యూయార్క్‌లోని సున్ని పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయం పరిధిలోని సున్ని పాలిటెక్నిక్ కళాశాలలో నానోస్కేల్ సైన్స్ అనే అంశంపై పీహెచ్‌డీ చేయనున్నారు. మక్తల్ మండలానికి చెందిన ఈయన ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీలో, పీయూలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో బంగారు పతకాలు సాధించారు. 2015-17 విద్య సంవత్సరంలో పీజీ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 41 ర్యాంకు వచ్చి ఇతను మొదట ఉస్మానియాలో సీటు వచ్చినప్పటికి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పాలమూరు విశ్వవిద్యాలయానికి మార్పు చేసుకున్నారు. 2017లో ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌కు ఎంపిక అయినప్పటికి అమెరికాలో పీహెచ్‌డీ చేసేందుకు వెళ్తున్నారు. ఆచార్యులు డా.మనోజ, డా.నూర్జన్ ప్రోత్సాహంతో రాణించానని సుజిత్‌రెడ్డి చెప్పారు.


సుజిత్‌రెడ్డి

# మన్యంకొండలో నిలిచిన కొబ్బరికాయల విక్రయం!

## గడువుకు ముందే నిలిపివేసిన గుత్తేదారు



**మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే :** మన్యంకొండ దేవస్థానంపై కొబ్బరికాయల విక్రయం నిలిచిపోయినట్లు తెలిసింది. కొబ్బరికాయలు విక్రయించే గుత్తేదారు టెండరు గడువు ఈ నెల 31 వరకు ఉండగా ఒకరోజు ముందే కొబ్బరికాయల విక్రయం ఆపేసినట్లు సమాచారం. కొబ్బరికాయలు బయటి మార్కెట్‌లో ఎక్కువ ధరకు ఉన్నాయంటు సదరు గుత్తేదారు ముక్కోటి ఏకాదశి రోజైన శుక్రవారం సైతం భక్తులకు సరిగా కొబ్బరికాయలు విక్రయించ లేదని, కొండపై కొబ్బరికాయలు విక్రయించడం లేదన్న సమాచారంతో చాలా మంది భక్తులు బయటి నుంచే తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. శనివారం సైతం మన్యంకొండపై కొబ్బరికాయలు విక్రయించలేదని, ఈ విషయం తెలియని భక్తులు కొబ్బరికాయలు దొరకకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి వెంకటాచారి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఆయన అలాంటిదేమీ లేదన్నారు. దేవస్థానంలో కొబ్బరికాయల కొరతంటు ఏమీ లేదని, గుత్తేదారు యథావిధిగా శనివారం రాత్రి వరకు కొబ్బరికాయలు విక్రయించారని, భక్తులు సైతం దేవునికి సమర్పించారన్నారు.

టెండరులో పాల్గొనని గుత్తేదారులు : మన్యంకొండ బ్రహ్మోత్సవాలు జనవరి 29వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న దృష్ట్యా కొండపై కొబ్బరికాయల టెండరు ఈనెల 22వ తేదీ నిర్వహించారు. అయితే ఈ టెండరులో ఏఒక్క గుత్తేదారు పాల్గొనలేదు. గతేడాది డిసెంబర్‌లో కొబ్బరికాయల టెండరు నిర్వహించగా రూ. 25,01,116 లక్షలకు ఖరారైన విషయం తెలిసిందే. ఈసారి కొబ్బరికాయల టెండరుకు ఒక్క షెడ్యూలు దాఖలు కాలేదు. భక్తులకు విక్రయించే కొబ్బరికాయ ధర రూ.20 చేస్తేనే టెండరులో పాల్గొంటామని కొందరు గుత్తేదారులు దేవస్థానం అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే కుమ్మక్కైన గుత్తేదారులు ఈ నెల 22న నిర్వహించిన టెండరులో ఎవరూ పాల్గొనకుండా పావులు కదిపినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై దేవస్థానం అధికారులు మాత్రం పెదవి విప్పడం లేదు.

# 168 జంటలకు రూ.84.50 లక్షలు

- దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకాలు విడుదల
- ఇకనుంచి రూ.లక్ష ఇవ్వడానికి సీఎం నిర్ణయం

**పాలమూరు, న్యూస్‌టుడే :** నాలుగేళ్లుగా బకాయి ఉన్న దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.. జిల్లావ్యాప్తంగా 168 జంటలకు రూ. 84.50 లక్షలను మంజూరు చేస్తూ నిధులను విడుదల చేసింది. అయితే చాలామందికి నిధులు వచ్చినట్లు తెలియకపోవడంతో ఇంకా అందరికీ చెక్కులు అందలేదు. దీనిపై ప్రోత్సాహం మంజూరైన జంటలకు వర్తమానం పంపుతామని సంక్షేమ అధికారి శంకరాచారి తెలిపారు.

### ప్రోత్సాహకం పెంపుతో ఆనందం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతిని రూ. 50 వేల నుంచి రూ. లక్ష చేయడంతో జిల్లాలోని దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దివ్యాంగులకు సాధారణ వ్యక్తులతో వివాహం అయితే వారికి రూ. 50 వేలు మాత్రమే ప్రోత్సాహక బహుమతి ఇస్తున్నారు. ఇప్పుడు రూ. లక్షకు పెంచారు. కేసీఆర్ తమకు వివాహ ప్రోత్సాహకాలను రూ. లక్షకు పెంచడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య వివరించారు.

# నేరాల నియంత్రణలో ముందంజ : ఎస్పీ

**మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే :** నేరాల నియంత్రణ కోసం అధికారులు.. సిబ్బంది అందరూ కలిసి బాగా పని చేశారు.. మంచి ఫలితాలు సాధించాం.. వచ్చే ఏడాది మరింత సమర్థవంతంగా పని చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా. బి. అనురాధ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వార్షిక నేరాలు, సాధించిన పురోగతి వివరాలను ఆమె విలేకరులకు వెల్లడించారు. ఈ ఏడాది కేసులు 4,442 నమోదు కాగా హత్య కేసులు తగ్గాయన్నారు. గతేడాది 54 హత్యలు జరగగా, ఈ ఏడాది కేవలం 22 హత్యలు మాత్రమే జరిగాయని తెలిపారు. కురుమూర్తి, మన్యంకొండ జాతరలను ప్రశాంతంగా నిర్వహించామని, జడ్చర్ల, దేవరకద్ర పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేశామని చెప్పారు. మహిళలు, విద్యార్థినులకు వేధింపులపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది షి బృందాలు బాగా పని చేశాయని, 151 మంది ఆకయితాలకు కౌన్సెలింగ్ నిర్వహించారన్నారు.

**వచ్చే ఏడాది..:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ గదిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 150 సీసీ కెమెరాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని,



వివరాలు వెల్లడిస్తున్న బి.అనురాధ

రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో ఈ ఏడాది కొంత మతపరమైన గొడవలు ఎక్కువగా జరిగాయని, చిన్న విషయాలను పెద్దగా చేసుకొన్నారని కొత్త సంవత్సరం అలాంటి పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఘటనలు జరిగిన సమయంలో ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగించే వారిపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలో పని చేసే అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎస్పీ ప్రత్యేక లేఖను పంపిస్తున్నారని అన్నారు. అందులో అధికారులు, సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, విధి నిర్వహణ చేయాల్సిన విధానం, అవినీతికి దూరంగా ఉండాలనే సూచనలు ఉన్నాయని చెప్పారు. ఆత్మగౌరవంగా విధులు నిర్వహించే పలు అంశాలపై సూచనలు చేయడం జరిగిందని అన్నారు. సమావేశంలో డీఎస్పీ భాస్కర్ పాల్గొన్నారు.

### కొత్త సంవత్సర వేడుకలపై నిఘా

**మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే :** కొత్త సంవత్సర వేడుకలపై జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచుతామని ఎస్పీ డా. బి. అనురాధ తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. వేడుకలు ఆనందంగా చేసుకోవాలని, ఎలాంటి విషాదాలు చోటు చేసుకోకుండా ఉండాలనే ఆలోచనతోనే పోలీసు శాఖ తరపున ఆంక్షలు విధించడం జరిగిందని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయడంతోపాటు వాహనలను సీజ్ చేస్తామన్నారు. 31న రాత్రి 10 గంటలకు మద్యం దుకాణాలు, ఒంటి గంటకు హోటళ్లు, బేకరీలు మూసివేయిస్తామని ఎస్పీ తెలిపారు.

# మిషన్ భగీరథ 95 శాతం పూర్తి

## 125 అంగన్‌వాడీల్లో జనవరి 1 నుంచి ఆంగ్లంలోనే బోధన • జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్

**కలెక్టరేట్, న్యూస్‌టుడే :** కొత్తగా ఏర్పడిన మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక రకాలైన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టాం.. పాలమూరులో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన పథకాలు విజయవంతం కావడంతో మిగిలిన 30 జిల్లాల్లోనూ వాటిని అమలు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఎంతో సంతోషకరం.. జిల్లా ప్రజలు, అధికార యంత్రాంగం సమష్టిగా ముందుకు సాగడంతోనే ఇది సాధ్యపడింది.. 2018 జూన్ నాటికి ప్రతి ఇంటికి మంచినీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు సాగుతామని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తెలిపారు. శనివారం రాత్రి ఆయన జిల్లా కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రతి గ్రామానికి మంచినీళ్లు అందించేందుకు చేపట్టిన మిషన్ భగీరథ పనులు 95 శాతం, ఇంటింటికి నల్లా కనెక్షన్‌కు టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు. మిషన్ కాకతీయకు రూ. 951 కోట్లు మంజూరు కాగా 855 చెరువుల్లో పనులు పూర్తి అయ్యాయన్నారు. కేసీఆర్ కిట్టు పైలట్ ప్రాజెక్టుగా పాలమూరులో ప్రారంభించి ఇక్కడ విజయవంతం కావడంతోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించారన్నారు. జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది పనితీరుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య రెట్టింపు అయ్యిందన్నారు. 2018లో పెద్ద ఎత్తున రెండు పడకగదుల ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుని అంగన్‌వాడీల బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. పట్టణాల్లోని 125 అంగన్‌వాడీల్లో జనవరి 1 నుంచి ఆంగ్ల విద్యా బోధన ప్రారంభమవుతుందన్నారు.



మాట్లాడుతున్న రొనాల్డ్‌రోస్

- నల్గొండ తర్వాత మన జిల్లాలోనే గొర్రెల పథకం లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారని, జిల్లాలో ఇప్పటి వరకు 54వేల మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. మత్స్య శాఖలో కేజ్‌కల్చర్‌ను పెద్దఎత్తున చేపడుతున్నామని తెలిపారు. టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమల ఏర్పాటుకు మొత్తం 355 దరఖాస్తులకు 336కు అనుమతులు ఇచ్చామన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ఎన్‌జీవోలతో సంయుక్తంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇక్కడ అమలుపర్చిన విధానాలను గుర్తించి ఇతర జిల్లాల్లోనూ అమలు పర్చేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చర్యలు చేపట్టారని తెలిపారు. ఎజిల్లా రెవెన్యూ అధికారి కె. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో కొమురయ్య, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థినిపై బ్లేడ్‌తో దాడి

**మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే :** పదో తరగతి విద్యార్థినిపై ఓ యువకుడు బ్లేడ్‌తో దాడి చేసిన సంఘటన మహబూబ్‌నగర్‌లో చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్ గ్రామీణ ఎస్‌ఐ ఖాజాఖాన్ కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన విద్యార్థిని మండల పరిధిలోని ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఆమె పాఠశాల నుంచి ఇంటికి వచ్చే సమయంలో ఆటో డ్రైవర్ ఉదయ్ తన ఆటో ఎక్కాలని ఒత్తిడి చేశాడు. ఆమె ఎక్కకపోవడంతో బ్లేడ్‌తో ఆమెపై దాడి చేశాడు. దీంతో ఆమె చేయికి స్వల్ప గాయం అయింది. చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయాడు. విద్యార్థిని ఉండే ప్రాంతంలోనే ఉండే అతను కొన్ని రోజులుగా ఆమె వెంట పడుతున్నాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా జైపాల్‌రెడ్డి

**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** పాలమూరు విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా డా. జైపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన భౌతికశాస్త్ర విభాగ అసోసియేట్ ఆచార్యులుగా ఆయన పని చేస్తున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న ఆంగ్ల విభాగం సహాయ ఆచార్యులు డా. శ్రీనాథాచారి ఏడాది పాటు ప్రత్యేక సెలవులో వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో జైపాల్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ పీయూ ఉపకులపతి ఆచార్య రాజారత్నం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా డా. శ్రీనాథాచారి చక్కటి సేవలు అందించారని, జైపాల్‌రెడ్డి సైతం అలానే సేవలందించాలని ఉపకులపతి కోరారు. బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతోనే సేవలందించగలిగానని సెలవులో వెళ్తున్న డా. శ్రీనాథాచారి తెలిపారు.



డా.జైపాల్‌రెడ్డికి ఉత్తర్వులు అందజేస్తున్న ఉప కులపతి ఆచార్య రాజారత్నం

# ఓర్వలేకే ఆరోపణలు : తెరాస

**జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే :** మంత్రులు డా. లక్ష్మారెడ్డి, హరీశ్ రావు శ్రమించి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా మిడ్జిల్ మండలానికి సాగునీరందిస్తే ఓర్వలేక మనుగడ కోసం ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి తెరాస ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని తెరాస జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. శనివారం స్థానిక చంద్ర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లు రవి తన ఉనికిని కాపాడుకునేందుకే ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని తీసుకొచ్చి మిడ్జిల్ ములాఖత్ పేరుతో సమావేశం నిర్వహించారని ఆరోపించారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఇన్నాళ్లు ద్యాప విగ్రహం ఏర్పాటుకు ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి ధైర్యముంటే కొడంగల్‌లో రాజీనామా చేసి తిరిగి గెలవాలని సవాల్ విసిరారు. సమావేశంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ జయప్రద, మార్కెట్ వైస్ ఛైర్మన్, డైరెక్టర్ శ్రీశైలంయాదవ్, గోవర్ధన్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

**మహమ్మదాబాద్(గండీడ్) :** కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా యువకులు మద్యం తాగి వాహనాలు నడపొద్దని మహమ్మదాబాద్ ఎస్ఐ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 10 గంటల నుంచే తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## ప్రమాదాలకు సూచిక



ఇప్పలపల్లి చేరువలో ప్రమాదకర మలుపు

**మ**హబూబ్‌నగర్ మండల పరిధిలోని అలీపూర్- ఇప్పలపల్లి రహదారిపై పలుచోట్ల ఉన్న మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మూడు చోట్ల ఇరుకుగా మలుపులు ఉన్నప్పటికీ రోడ్డు భవనాలశాఖ అధికారులు ప్రమాద సూచిక బోర్డులు గానీ లేక వేగ నిరోధకాలు గానీ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఈ మార్గంలో తాటికొండ క్రాసింగ్ తరువాత ఇప్పలపల్లికి వెళ్తుండగా ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంటుంది. ఎదురుగా వచ్చే వాహనం కనిపించదు. రహదారి పొడవునా చెట్లు ఉంటాయి. రాత్రి పూట ఈ మలుపులో తరుచూ ప్రమాదాలు సంభవిస్తుంటాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అలాగే అలీపూర్ నుంచి వస్తుండగా రెండు చోట్ల సైతం రహదారి మలుపులు ఉన్నాయి. ఇక్కడా ఎలాంటి వేగనిరోధకాలు గానీ, సూచికలు గానీ ఏర్పాటు చేయలేదు. ద్విచక్ర వాహనదారులు ఈ రెండు మలుపుల్లో చాలా పర్యాయాలు ప్రమాదానికి గురైనట్లు సమీప పొలాల రైతులు తెలిపారు. రోడ్లు, భవనాలశాఖ అధికారులు ఇకనైనా అలీపూర్ -ఇప్పలపల్లి రహదారిలో మలుపులు ఉన్న చోట స్పీడ్ బ్రేకర్లు నిర్మించి సూచిక బోర్డులు ఉంచాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ గ్రామీణం



అలీపూర్ దాటిన తరవాత మలుపు వద్ద ఏర్పాటు చేయని సూచిక

## బస్సులు నిలుపక విద్యార్థులకు ఇబ్బందులు

**కోటకదిర (మహబూబ్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ మండలం కోటకదిర స్టేజీ వద్ద నారాయణపేట, షాద్‌నగర్ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు నిలపడం లేదని కళాశాలల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్‌పాస్‌లు ఉంటున్న కారణంగా డ్రైవర్లు తమను స్టేజీ వద్ద చూడగానే నిలపకుండా వెళుతున్నారన్నారు. బస్సులు నిలపని కారణంగా ప్రతిరోజూ కళాశాలలకు సకాలంలో వెళ్లలేకపోతున్నామన్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు కోటకదిర స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మట్టి నమూనా విశ్లేషణకు జిల్లాకు కిట్లు

**కలెక్టరేట్ :** రైతులు తమ పొలాల్లో ఏ రకమైన పంటలు పండించేందుకు అనువుగా ఉంటాయనే అంశాలతో పాటు మట్టి నమూనా విశ్లేషణకు అవసరమైన 111 కిట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు జిల్లాకు కేటాయించారు. అవి శనివారం జిల్లాకు చేరాయి. మినీ కేంద్రాలకు పంపించేందుకు జిల్లా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పార్వతీదేవి, శర్మ చర్యలు చేపట్టారు.

## 2న షాద్‌నగర్‌లో వాసవీ శోభ

**మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే :** వచ్చే నెల 2న షాద్‌నగర్‌లో వాసవీ మాత ఆధ్యాత్మిక శోభ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పెండ్యాల సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. లోకకళ్యాణార్థం ఈకార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వాసవిమాతకు సుమారు 25 వేలగాజులతో తయారు చేయించిన చీర అలంకరణ మహోత్సవాన్ని ఘనంగా జరుపనున్నట్లు, ఈ సందర్భంగా 1111 మంది మహిళలతో సామూహిక వాసవీ మాత పారాయణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి ఆర్యవైశ్యులు పాల్గొంటారని అన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు నెట్‌బాల్ జట్లు

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** జాతీయస్థాయి నెట్‌బాల్ జూనియర్స్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ, బాల, బాలికల జట్లు దిల్లీకి పయనమయ్యాయి. శనివారం జడ్పీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఖాజాఖాన్ అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జలజం సత్యనారాయణ, సంఘం సభ్యులు సాదత్‌ఖాన్, రామ్మోహన్, సోహెల్, స్వప్న, జ్యోతి, అమ్జద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ

**కలెక్టరేట్, న్యూస్‌టుడే :** ప్రభుత్వ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకే ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ జిల్లా కోఆర్డినేటర్ కె.శంకరాచారి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సౌలభ్యం కోసం జిల్లా కలెక్టరేట్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ (మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ)ని ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.

## రెండోరోజు ఆలయాల క్షేత్రస్థాయి పరిశీలన

**మహబూబ్‌నగర్ సాంస్కృతికం :** ధూపదీప నైవేద్యం పథకానికి సంబంధించి ఆలయాల ఎంపిక పరిశీలన రెండోరోజు కొనసాగింది. దేవాదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ బి.కృష్ణ నేతృత్వంలో శనివారం మహబూబ్‌నగర్ పట్టణంతోపాటు పలు గ్రామీణ ప్రాంత దేవాలయాలను సందర్శించారు. ఆలయాల్లో పూజా విధానం, గర్భగుడిలో దేవుడి అలంకరణ, హారతి, అర్చనలు, భక్తుల పట్ల వ్యవహరించాల్సిన పద్ధతులను వివరించారు. బండ్లగేరిలోని రుక్మిణి పాండురంగస్వామి దేవాలయం, తూర్పుకమాన్ సమీపంలోని సీతారామాంజనేయస్వామి దేవాలయం, కుమ్మరివాడలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం, మండల పరిధిలోని కోడూరు, ధర్మాపూర్, మాచన్‌పల్లి, బండమీదిపల్లి, అడవి వెంకటాపూర్, తిమ్మసానిపల్లి, దొడ్డలోనిపల్లి తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. అర్హత ఉన్న అన్ని ఆలయాలకు ఈ పథకం వర్తింపజేసేందుకు కృషి చేస్తానని ఏసీ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకురాలు వెంకటేశ్వరి పాల్గొన్నారు.



అడవి వెంకటాపూర్‌లోని ఆంజనేస్వామి ఆలయాన్ని దర్శించి అక్కడి వివరాలను తెలుసుకుంటున్న ఏసీ బి.కృష్ణ

## రుణాలను సక్రమంగా వసూలు చేసేలా చూడాలి : డీఆర్‌డీవో

**పాలమూరు, న్యూస్‌టుడే :** ప్రభుత్వం అందిస్తున్న రుణాలను పొందిన వారు తిరిగి సక్రమంగా కిస్తుల రూపంలో వసూలు చేసి వాటిని బ్యాంకులకు జమ చేసేలా చూడాలని డీఆర్‌డీవో ఆనందకుమార్ తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ డ్వామా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలకు రూ.96 కోట్ల వరకు రుణాలను అందించినట్లు వివరించారు. అదే విధంగా స్త్రీనిధి నుంచి రూ.20కోట్ల వరకు వడ్డీలేని రుణాలను అర్హత గత 8వేల సంఘాలకు ఇచ్చినట్లు తెలిపారు. తీసుకున్న రుణాలను కిస్తుల రూపంలో తిరిగి బ్యాంకుల్లో నమోదయ్యేలా చూడాలన్నారు. కొంతమంది ఏపీఎంలు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బకాయిలను వసూలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్‌డీఏ-ఐకేపీ బ్యాంకు లింకేజీ డీపీఎం రామునాయక్, స్త్రీనిధి ఏజీఎం ఉదయ, ఐబీ అరుణ, ఏపీఎం విజయ, అన్ని బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాదేదీ ఆక్రమణకు అనర్హం



కళాశాల ఫెన్సింగ్ లోపల మురుగు కాల్వ, చెట్లు

**పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే :** కాదేదీ కవితకు అనర్హం.. అన్నారు ఓ కవి.. కాని కాదేదీ ఆక్రమణకు అనర్హం అంటున్నారు.. పట్టణంలో కొందరు. పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలోకి వచ్చే వెంకటేశ్వరకాలనీలో ఓ కళాశాల యాజమాన్యం రహదారి వెంట ఉన్న మురుగు కాల్వను, కాల్వ వెంట ఉన్న పచ్చని చెట్లను ఆక్రమించి ఏకంగా చుట్టూ ఇనుక కంచె ఏర్పాటు చేశారు. తాము చేసిన పనిని ఆక్రమణగా భావించకుండా ఉండేందుకు కంచెలోపల పెద్ద చెట్ల పక్కన చిన్నపాటి మొక్కలు నాటారు. దీంతో మున్ముందు ఇప్పుడున్న ప్రహరీని తొలగించి కంచె వేసిన స్థానంలో ప్రహరీ నిర్మించే అవకాశం లేకపోలేదని పేర్కొంటున్నారు. పురపాలిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' టీపీఎస్ ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లగా కంచె వేసిన తీరును పరిశీలిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## బాలికా సాధికారతకు 'స్ఫూర్తి' ఉపయుక్తం

### జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్



స్ఫూర్తి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, కేజీబీవీ సెక్టోరియల్ అధికారి ఆస్రాఖాద్రీ, తహశీల్దారు, విద్యాధికారి

**కలెక్టరేట్, న్యూస్‌టుడే :** బాలికా సాధికారతకు 'స్ఫూర్తి' ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. హన్వాడ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికా సాధికారతలో భాగంగా ఈ నెల 21 నుంచి చేపట్టిన వాయిస్‌ఫర్ గర్ల్స్, సఖి నిర్వహణ శిక్షణ 10వ రోజు శనివారం ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో రూపొందించిన స్ఫూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కేజీబీవీ సెక్టోరియల్ అధికారి ఆస్రాఖాద్రీ, మండల తహశీల్దారు జ్యోతి, మండల విద్యాధికారి రాజునాయక్, కేజీబీవీ ప్రత్యేకాధికారి గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1 వేడుకలు భారత సంస్కృతి కాదు : వీహెచ్‌పీ

**మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే :** ఆంగ్లమానం ప్రకారం జనవరి 1న సంబరాలు జరుపుకోవడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని వీహెచ్‌పీ జిల్లా గౌరవాధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది నుంచి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. జనవరి 1న ప్రత్యేక కార్యక్రమాలు, దేవాలయాల్లో ఉత్సవాలు జరపొద్దని కోరారు. వీహెచ్‌పీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పి.లక్ష్మారెడ్డి, సంగ విశ్వనాథ్, అద్దని నరేంద్ర, రెబ్బ విఘ్నేశ్, గుబ్బ భరత్‌కుమార్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఉచిత విద్యుత్తును అందించాలి

**కలెక్టరేట్, న్యూస్‌టుడే :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తును అందించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కోరారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం 2018 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో వారు కలెక్టర్‌కు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా సంక్షేమ పథకాలపై నివేదించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల నిధులతోపాటు నిర్వహణకు ఏడాదికి ఒక్కో పాఠశాలకు మొత్తం రూ.17వేలు మాత్రమే విడుదల చేస్తుందన్నారు. ఇందులో ఏడాదికి రూ.12వేలు విద్యుత్తు బిల్లుల చెల్లింపుకే సరిపోతున్నాయన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రూపొందించిన 2018 కాలమానిని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, జడ్పీ సీఈవో కొమురయ్య, డీఆర్వో వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. టీఎస్‌జీహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, కార్యదర్శి జగదీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బాలకిష్టప్ప, మంజుల, శ్రీనివాస్‌గౌడ్, అనంతరాములు, రామలింగం, ఫయాజొద్దీన్, వెంకటయ్య, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటాజీ, గౌరీశంకర్, మధన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446204; జడ్పీ కార్యాలయం: 242858; వాటర్ సప్లై: 9849906807; ప్రభుత్వాసుపత్రి నెం: 241111; రైల్వే ఎంక్వయిరీ నెం: 223777;
విద్యుత్ ఎంక్వయిరీ నెం: 241666, 243555, 243666; అంబులెన్స్ నెం: 108, 242354; మ.నగర్ ఎమ్మార్వో ఆఫీస్ నెం: 9849904197; ఆర్టీసీ ఎంక్వయిరీ నెం: 243888; మున్సిపల్ కార్యాలయం: 242346;
పోలీస్ స్టేషన్ 1 టౌన్: 276333; 2 టౌన్: 223333; రూరల్: 271033; పోలీస్ కంట్రోల్ రూం: 100, మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091కలెక్టర్ కార్యాలయం: 245377; అగ్రికల్చరల్ ఆఫీస్ నెం: 242203; ఫైర్ స్టేషన్ : 101;

## తెరపై ఈనాడు



**తిరుమల** (మిడిల్‌క్లాస్ అబ్బాయ్), **వెంకటాద్రి** (ఒక్కక్షణం), **బాలాజీ** (2 కంట్రీస్), **వెంకటేశ్వర** (హలో), **మహేశ్వరి** (సాగరకన్యలు), **శ్రీకృష్ణ** (టైగర్ జిందా హై)

# మహబూబ్‌నగర్




## ఎంబీపీఎల్ విజేత క్రిస్టియన్‌పల్లి 'ఎ' జట్టు



విజేత క్రిస్టియన్‌పల్లి 'ఎ' జట్టుకు జ్ఞాపిక బహూకరిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** మెన్నోనైట్ బ్రదరన్ ప్రీమియర్ లీగ్ (ఎంబీపీఎల్) క్రికెట్ టోర్నీ విజేతగా క్రిస్టియన్‌పల్లి 'ఎ' జట్టు నిలిచింది. రన్నర్స్‌గా ఎంబీసీ 'ఎ' జట్టు అవతరించింది. శనివారం రాత్రి విజేత జట్లకు ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు బహుమతి ప్రదానం చేశారు. తమలోని క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించడం అభినందనీయమన్నారు. మూడు రోజుల పాటు క్రికెట్ పోటీలను నిర్వహించి వర్ధమాన క్రికెటర్లకు ప్రోత్సాహం అందించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ వరప్రసాద్, జోసెఫ్, హీరాంరాయ్, టైటస్‌రాజేందర్, సాల్మన్‌రాజ్, ప్రియంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఫైనల్స్‌కు జడ్పీహెచ్ఎస్ కారుకొండ జట్టు

**మహబూబ్‌నగర్ క్రీడలు :** డేవిడ్‌రాజ్ స్మారక 4వ అంతర్ పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీలు తుది దశకు చేరాయి. శనివారం నిర్వహించిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో జడ్పీహెచ్ఎస్ కారుకొండ జట్టు, లిటిల్ యాంజిల్స్ పాఠశాల జట్టుపై 11 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్స్‌కు చేరింది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో లిటిల్ యాంజిల్స్ న్యూటౌన్ పాఠశాలపై 8 వికెట్లతో, జడ్పీహెచ్ఎస్ కారుకొండ జట్టు మోడ్రన్ స్కూల్‌పై 2 పరుగులతో, ఉదయ్ మెమోరియల్ జట్టు నాగార్జునపై 9 వికెట్లతో, అపెక్స్ జట్టు అక్షర పాఠశాలపై 26 పరుగులతో నెగ్గాయని నిర్వాహకులు క్రిష్టఫర్, మోజెస్, అజయ్, పాల్ తెలిపారు.

### జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

**మహబూబ్‌నగర్ క్రీడలు :** దిల్లీలో జనవరి 2 నుంచి 5 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి నెట్‌బాల్ జూనియర్స్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు జిల్లాకు చెందిన నలుగురు ఎంపికయ్యారు. పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మహ్మద్ షోయెబ్, అర్బాజ్, ముజ్‌తబా, సూర్యకిరణ్‌లు రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జలజం సత్యనారాయణ వారిని అభినందించారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నెట్‌బాల్ క్రీడాకారులు

### స్వరలహరి ఆధ్వర్యంలో రమణ మహర్షి జయంతి

**మహబూబ్‌నగర్ సాంస్కృతికం :** భారతదేశం గొప్ప పుణ్య భూమి.. ఎంతో మంది మహానుభావులు, సిద్ధ పురుషులకు జన్మనిచ్చిన కర్మభూమి అని స్వరలహరి కల్చరల్ అకాడమీ జిల్లా అధ్యక్షుడు నాయిని బాగన్నగౌడ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని సంస్థ కార్యాలయంలో భగవాన్ రమణా మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వరలహరి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమణ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రమణ మహర్షి జీవిత గొప్పదనాన్ని ఉదహరించారు. సంస్థ ప్రతినిధులు మేకల శ్రీనివాస్, కురుమూర్తి, రాచాల నవీన్‌కుమార్, గంగాపురం పవన్‌కుమార్‌శర్మ, నాగలక్ష్మి, సరోజ, సంగీత శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏబీవీపీ పీయూ కార్యవర్గం ఎన్నిక

**వీరన్నపేట :** ఏబీవీపీ పాలమూరు విశ్వవిద్యాలయ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అరవింద్, శివ, ఉపాధ్యక్షురాలిగా జ్యోతి, మహిళా కార్యదర్శిగా స్వాతి, ఇన్‌ఛార్జిగా వీరేశ్‌చారి, సాందీపని ఇన్‌ఛార్జిగా నాగరాజులతో పాటు సభ్యులుగా సందీప్, ప్రభాకర్, ప్రియాంక, వరలక్ష్మి, ప్రియదర్శిని, మహేశ్, ఫిరోజ్, రమేష్ తదితరులను ఎన్నుకున్నారు.

### మున్సిపాలిటీలో అవినీతిని సహించేది లేదు : భాజపా

**మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ పురపాలికలో అవినీతిని సహించేది లేదని భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక్కడి అవినీతి, మున్సిపల్ కమిషనర్ బాగోతంపై గతంలోనే భాజపా నిరసనలు వ్యక్తం చేసిందని అన్నారు. ఇన్నాళ్లు కమీషనర్‌ను వెనకేసుకొచ్చిన పాలకులు, మున్సిపల్ ఛైర్మన్, అధికారపార్టీ కౌన్సిలర్లు ఇప్పుడు వ్యతిరేకించటాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఈ కమీషనర్ మాకొద్దు అంటూ కలెక్టర్‌ను కలిసి విన్నవించటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దీనికి బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలని పద్మజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కష్టపడి ఉన్నతంగా ఎదగాలి

**గండీడ్, న్యూస్‌టుడే :** చిన్నప్పటి నుంచి విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకుని ఉన్నతంగా ఎదగాలని గండీడ్ సర్పంచి వెంకటయ్యగౌడ్, ఎంపీటీసీ జనార్దన్‌గౌడ్, వసతిగృహ అధికారి శ్రీధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతిగృహంలో 140 విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**గండీడ్, న్యూస్‌టుడే :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ తెలంగాణ ముందుంటుందని పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, అక్రమ్ అన్నారు. శనివారం ఎంఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ తెలంగాణ కాలసూచి, డైరీని ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, నర్సింహులు, వెంకటయ్య, రాంచందర్‌రాథోడ్, చెన్నయ్య, మొగులయ్య, గోవిందప్ప, నరేదర్, జిల్లా కార్యవర్గ సభ్యులు విశాల్‌కుమార్, అంజిలయ్య, శ్రీనివాసులు,నర్సింహారెడ్డి,బాల్‌రాజ్ మండల కార్యవర్గ సభ్యులు గోపాల్, సంజీవరెడ్డి,కుర్మయ్యలు ఉన్నారు.

### హిందూత్వ పండుగలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**గండీడ్ :** విదేశీ సంస్కృతిని విడనాడి హిందూత్వ పండుగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్ఎస్ఎస్ ఖండా బౌదిక్ ప్రముఖ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు హిందూత్వ పండుగలపై అవగాహన నిర్వహించారు. ఆయా కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

**వీరన్నపేట, న్యూస్‌టుడే :** విద్యార్థులు వారికి సంబంధించిన చట్టాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీ విద్య అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ కేజీబీవీలో విద్యార్థులకు నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చట్టాల గురించి తెలియజేస్తున్నామన్నారు.

### అప్పాయపల్లిలో భూదస్త్రాల పంపిణీ

**అప్పాయపల్లి (మహబూబ్‌నగర్ గ్రామీణం) :** భూదస్త్రాల పరిశీలన రెండో గ్రామసభను రెవెన్యూ అధికారులు శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని అప్పాయపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములు చివరగా పరిశీలించి జారీ చేసిన వన్‌బీ కొత్త ఫారాలను గ్రామ పంచాయతీ భవనం నోటీసు బోర్డులో ఉంచారు. అలాగే రైతులకు సైతం వాటిని పంపిణీ చేశారు. తహశీల్దార్ శంకర్, గ్రామ సర్పంచి నాగయ్య, ఉప సర్పంచి అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అభివృద్ధి నిదులు మంజూరు : ఎమ్మెల్యే

**వీరన్నపేట, న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 1.50 కోట్లకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు వచ్చాయని అన్నారు. హన్వాడ మండలంలో మున్నూర్‌కాపు సామూహిక భవనం, యాదవ ఎస్సీ సామూహిక భవనాలకు రూ.10 లక్షల చొప్పున విడుదల కానున్నాయని అన్నారు. మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్‌లో గౌడ భవనానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ పురపాలిక పరిధిలోని శ్రీనివాసకాలనిలో ముదిరాజ్ భవనం, పాతపాలమూరులో రజక, బోయపల్లిలో వీరశైవలింగాయత్, లక్ష్మీనగర్ కాలనీలో కుర్వయాదవ, పట్టణంలో ఆర్యవైశ్య మహిళా మండలి, బండమీదిపల్లిలో మోచీ, కాశికాపుడే సమాజం సామాజిక భవనాలకు రూ.10 లక్షల చొప్పున విడుదలవనున్నట్లు చెప్పారు. న్యూగంజ్‌లో షాదీఖానా కోసం రూ.15 లక్షలు, క్రిస్టియన్ సామూహిక భవనానికి రూ.15 లక్షలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. త్వరలోనే నిర్మాణాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

### బెల్టు దుకాణాలపై పోలీసు దాడులు

**మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ మండల పరిధిలోని ఇప్పలపల్లిలో బెల్టు దుకాణాలపై మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. రామాంజనేయులు అనే వ్యాపారి దుకాణంలో 36 బీర్లు, 37 మద్యం సీసాలు, సత్యారెడ్డి అనే వ్యక్తి దుకాణంలో 35 బీర్లు, 29 మద్యం సీసాలను పట్టుకున్నారు. వ్యాపారులను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యంతో పాటు వ్యాపారులను ఎక్సైజ్ పోలీసులకు అప్పగించామని ఎస్ఐ ఖాజాఖాన్ తెలిపారు.

### హజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

**మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే :** హిరా విద్యా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులుగా నియామకమైన మహ్మద్‌అక్బర్, అబ్దుల్‌రహమాన్‌లను హజ్‌కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహమూద్‌అలి, నజీర్‌అహ్మద్, రజాక్, తాహెర్, ఫయాజ్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## 3న పీయూలో మహనీయుల ఆశయ సాధన సదస్సు

**వీరన్నపేట, న్యూస్‌టుడే :** పాలమూరు విశ్వవిద్యాలయంలో జనవరి 3వ తేదీన మహనీయుల ఆశయ సాధన సదస్సు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను శనివారం పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజారత్నం, రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి, వీసీ ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, నాక్ కౌన్సిల్ డైరెక్టర్ పవన్‌కుమార్‌లు విడుదల చేశారు. కార్యక్రమంలో పీయూ ఐకాస వ్యవస్థాపక ఛైర్మన్ ప్రకాశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాముడు, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు ఆంజనేయులు, బీఈడీ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### విలువలతో కూడిన విద్యను బోధించాలి

**మహబూబ్‌నగర్ పట్టణం :** ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈవో డి.కొమరయ్య అన్నారు. శనివారం జడ్పీ సీఈవో తన గదిలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కాలమానిని ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.లక్ష్మణ్‌గౌడ్, వెంకటనారాయణ, సభ్యులు నర్సింహులు, రవిబాబు, విద్యాసాగర్, వామన్‌గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరం

**పాలమూరు, న్యూస్‌టుడే :** విద్యార్థుల సమస్యలపై అలుపెరగకుండా తమ సంఘం అనేక ఉద్యమాలు చేస్తూ సమరం సాగిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాము స్పష్టం చేశారు. శనివారం సీపీఎం కార్యాలయం వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్‌కుమార్, రమేష్, బాల్‌రెడ్డి, ఆశోక్, కురుమయ్య, మధు, స్వప్న, నిర్మల, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు రాము

# జడ్చర్ల

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**బాదేపల్లి, న్యూస్‌టుడే :** తెరాస ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ అన్నారు. శనివారం జడ్చర్ల ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటే లక్ష్యంగా ముందుకొచ్చిన తెరాస ఆ మాటే మరిచిందని ఆరోపించారు. మంత్రి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలో ఆసుపత్రి ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. జడ్చర్లలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, ముబీన్, అతీక్, సాయి, నరేందర్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలమానిని ఆవిష్కరించిన మంత్రి

**జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే :** స్థానిక కావేరమ్మ పేట వార్డు సభ్యుడు ప్రీతమ్ తయారు చేయించిన చిన్న కాలమానిని, డైరీని శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రూబెన్, శశికిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల మెరుగునకు చర్యలు



దస్త్రాలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి

**మిడ్జిల్, న్యూస్‌టుడే :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారిణి రజని అన్నారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో మొదటి విడతలో కాయకల్ప పథకంలో మిడ్జిల్, జానంపేట, మరికల్ ఆసుపత్రులు ఎంపికయ్యాయని చెప్పారు. ఆయా ఆసుపత్రులను కేంద్ర బృందం పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి సిబ్బంది పనితీరు, నిర్వహణ, పరిసరాలు, ఓపీ, అత్యవసర సేవలు, విద్యుత్తు, తాగునీటి వసతి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఉపకేంద్రాల్లో ఉన్న ఏఎన్‌ఎంల ఖాళీల వివరాలను సేకరించామని.. త్వరలో భర్తీకి చర్యలు చేపడతామని తెలిపారు. మార్చి నాటికి జిల్లాలో 10 ఆసుపత్రులను కాయకల్ప పథకంలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సత్వరం ఈ-ఔషధి కార్యక్రమాన్ని ప్రారంభించాలని.. ఆరోగ్యమిత్రకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాయకల్ప పథకం అధికారిణి లక్ష్మి, వైద్యాధికారులు సత్యనారాయణ, శివకాంత్, పర్యవేక్షకులు శ్రీనివాసులు, వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పెరిగిన ప్రసవాల సంఖ్య..

**మిడ్జిల్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్నిరకాల వసతులు, సౌకర్యాలు కల్పించటంతో గ్రామీణులు ఆసక్తి కనబరుస్తున్నారని జిల్లా వైద్యాధికారిణి రజని అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు కేసీఆర్ కిట్టు అందించి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోవాలని కోరారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి మరింత మెరుగునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సత్యనారాయణ, శివకాంత్, పర్యవేక్షకులు వెంకటేష్, స్టాఫ్‌నర్స్ సరిత తదితరులు ఉన్నారు.

## 13వ రోజుకు చేరిన ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

**మరికల్(నవాబ్‌పేట), న్యూస్‌టుడే :** మండల పరిధిలోని మరికల్‌లో విలీన గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళన 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు నిలబడి రాస్తారోకో చేశారు. నవాబ్‌పేట వద్దు కుల్కచెర్ల ముద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మిడ్జిల్, న్యూస్‌టుడే :** ఇంటింటా మరుగుదొడ్డి నిర్మాణంతో సంపూర్ణ పారిశుద్ధ్యంతో పాటు గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని ఈవోపీఆర్డీ రమేష్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో స్వచ్ఛభారత్ పథకంపై స్వచ్ఛగ్రాహీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పథకంపై గ్రామీణుల్లో అవగాహన కల్పించి విధిగా మరుగుదొడ్డి నిర్మించుకునేలా చూడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శిక్షకులు దామోదర్, నరేందర్, మల్లేష్, వీసీవోలు, స్వచ్ఛందసంస్థ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో విద్యార్థులు



వెయ్యి స్తంభాల గుడి వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు

**రుద్రారం(నవాబ్‌పేట), న్యూస్‌టుడే :** మండల పరిధిలోని రుద్రారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వరంగల్ విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి గుడి, వరంగల్ కోట, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమావేశం

**జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే :** బాదేపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇంజినీర్ నర్సిములు, విశ్వనాథం, రంగనాథం, యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, పాఠశాల అభివృద్ధిపై చర్చ ఉంటుందని.. పాల్గొనాలని వారు కోరారు.

## 3న సీఐటీయూ జిల్లా సదస్సు

**జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే :** సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఈనెల 3న జిల్లాస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం జడ్చర్ల పెద్దగుట్ట వెనుక ఉన్న హరీషాం, కలీంషా దర్గా సమీపంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 3న జరిగే సదస్సులో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, సర్వశిక్ష అభియాన్, 104, 108, ఏఎన్‌ఎం, ఆయుష్, ఆయుర్వేద తదితర విభాగాల కార్మికుల సమస్యలపై సమావేశంలో చర్చిస్తామని.. కార్మికులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. జనవరి 17న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే సమ్మెను, జనవరి 6న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులు(సీఐటీయూ) సదస్సులో పాల్గొనాలని కోరుతూ గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ సంఘం నాయకులు వెంకటేశ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**నవాబ్‌పేట, న్యూస్‌టుడే :** గ్రామాల్లో అక్షరాస్యత పెంపునకు ప్రైవేట్ విద్యాసంస్థలు కృషి చేయాలని విద్యాకమిటీ ఛైర్మన్ మాడమోని నర్సిములు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సూర్యతేజ పాఠశాల ఆధ్వర్యంలో ప్రచురించిన 2018 కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు డబ్బులకు ఆశ పడకుండా పేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వీరప్ప, నాయకులు శ్రీనివాసులు, అంజయ్య, శాంతయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

**జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని దయానంద విద్యామందిర్ కరస్పాండెంట్ నందిని అన్నారు. శనివారం పాఠశాలలో టీటీసీ ఛాత్రోపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, భాస్కర్, వేణుగోపాల్, శ్రీరాం, ఛాత్రోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



చెన్నకేశవుడి మూల విగ్రహం

**వెలుగొమ్ముల(మిడ్జిల్), న్యూస్‌టుడే :** మండల పరిధిలోని వెలుగొమ్ములలో వెలిసిన శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతలు, గ్రామస్థుల సహకారంతో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఆదివారం పల్లకీసేవ, ధ్వజారోహణం, జనవరి 1న కల్యాణం, 2న అఖండ భజన, రథోత్సవం, 3న సాయంత్రం 4 గంటలకు శకటోత్సవం, 4న చక్రతీర్థం, వసంతోత్సవం, అమృతస్నానం, రాత్రికి దీపోత్సవం కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగేశ్వర్‌గౌడ్ తెలిపారు.

## జనవరి నుంచి జనంలోకి టీ మాస్

**బాలానగర్, న్యూస్‌టుడే :** టీ మాస్‌ను జనవరి నుంచి జనంలోకి తీసుకెళ్తామని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు దీప్లా నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో టీమాస్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జనవరి 2 నుంచి గ్రామాల్లో సర్వే చేయాలని, 11, 12 తేదీల్లో అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని, 13, 14, 15 తేదీల్లో సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో క్రీడలు నిర్వహించాలన్నారు. 16, 17, 18 తేదీల్లో మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. 19న మండల కార్యాలయాలు, 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలుంటాయని తెలిపారు. దళితులకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని, రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పేదలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలని, 2 లక్షల ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాంచందర్, బాలస్వామి, మహేష్, లక్ష్మణ్, విష్ణు పాల్గొన్నారు.

## బాలానగర్ ఎస్సై బదిలీ

**బాలానగర్, న్యూస్‌టుడే :** బాలానగర్ ఎస్సై నిరంజన్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన 15 నెలల్లో సీఐగా పదోన్నతి పొందారు. శనివారం హైదరాబాద్ రేంజ్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిసింది.

## వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

**రాజాపూర్, న్యూస్‌టుడే :** దొండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాఘవాపూర్‌లో శనివారం మండల వ్యవసాయాధికారులు గ్రామీణ విత్తనోత్పత్తి కార్యక్రమంలో భాగంగా వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సాగు చేసిన పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నరేందర్, విస్తరణ అధికారులు ఆంజనేయులు, మేఘనాథ్, రైతులు కృష్ణ, హరిచందర్, శ్రీవిలాస్‌గౌడ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంతి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

**మిడ్జిల్, న్యూస్‌టుడే :** గీత కార్మికులపై ఆర్థికభారం పడకుండా పన్నురద్దు చేస్తూ ఈత, తాటి వనాల రక్షణకు 90 శాతం రాయితీపై బిందు పరికరాలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని హర్షిస్తూ శనివారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి పద్మారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. గౌడ సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సురేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, నిరంజన్, రవీందర్, రమేష్‌గౌడ్, మురళిగౌడ్, సుదర్శన్‌గౌడ్, రామాంజనేయులుగౌడ్, అనిల్, శ్రీనివాసులు, కుమార్, జగన్, శివగౌడ్, లాలు, మల్లేష్, రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల

## నేడు మంత్రి లక్ష్మారెడ్డి రాక

**బాలానగర్, న్యూస్‌టుడే :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపీపీ భాగ్యమ్మ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పెద్దరేవల్లి శివారులోని గుట్టపై ఉన్న తిరుమలనాథుడి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహిస్తారని, అనంతరం చిన్నరేవల్లి పార్వతీ పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారన్నారు.




# భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు


నవాబ్‌పేట : 1–బి ఫారాలను అందిస్తున్న తహశీల్దార్,సర్పంచి

**కాకర్‌జాల(నవాబ్‌పేట), న్యూస్‌టుడే :** మండల పరిధిలోని కాకర్‌జాల్‌లో రెండోవిడత భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి అబ్దుల్‌అలీ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత భూసర్వేలో సమస్యలను సరిచేశామని, ఇంకా ఏవైనా భూ సమస్యలు పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకొచ్చి సరి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు 1-బి ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనయ్య, ఉపసర్పంచి హరినాయక్, ఆర్ఐ జ్యోత్స్న, వీఆర్వోలు రాంచంద్రయ్య, రామేశ్వర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

### పట్టాల పంపిణీ..

**బైరంపల్లి(మిడ్జిల్) :** భూ సమగ్ర సర్వే అన్నదాతకు లాభదాయకంగా మారిందని తహశీల్దార్ పాండునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బైరంపల్లి గ్రామ పంచాయతీ దేద్‌ఘట్‌తండాలో భూ సమగ్ర సర్వేకు సంబంధించి రైతులకు పట్టా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సర్వే చేపట్టటం, సందేహాలను నివృతి చేయటంతో రైతులకు అన్నివిధాల లాభం చేకూరిందని వివరించారు. మండలంలో ముందుగా ఈ గ్రామం సర్వే పూర్తయిందని తెలిపారు. కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ మాధవి, ఆర్ఐ రాధాకృష్ణ, వీఆర్వో విష్ణు, గ్రామస్థులు, రైతులు శ్రీనివాస్‌నాయక్, తార్యా, గోపాల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

**అంబటాపూర్(జడ్చర్ల పట్టణం) :** కిష్టారం గ్రామపంచాయతీ పరిధిలోని అంబటాపూర్‌లో శనివారం భూ దస్త్రాల శుద్ధీకరణ రెండోవిడత గ్రామసభ నిర్వహించారు. రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని వీఆర్వో రమేష్ సూచించారు. భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ సమస్యపై పలువురు రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు శ్రీశైలం, లక్ష్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభచాటిన విద్యార్థులు

**జడ్చర్ల పట్టణం :** హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జడ్చర్లకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. కటాస్ విభాగంలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శనివారం అభినందించారు. శిక్షకులు సయ్యద్ అశ్వక్ పాల్గొన్నారు.

## ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి

**బాలానగర్, న్యూస్‌టుడే :** సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనాథశర్మ, పీఆర్‌టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్, టీజీయూఎస్ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీపీఎస్ మండలాధ్యక్షుడు బద్రీనాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**బూర్గుపల్లి(జడ్చర్ల పట్టణం), న్యూస్‌టుడే :** గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని బీసీ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బూర్గుపల్లి ప్రాథమిక పాఠశాలలో బీసీసేన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమికస్థాయిలో విద్యపై దృష్టి సారించాలన్నారు. రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, సుగుణ, గ్రామస్థులు జహంగీర్, శరత్ పాల్గొన్నారు.

## బీసీసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా జక్కా చంద్రమోహన్

**జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే :** జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి అనుబంధ సంఘమైన బీసీ సేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా జడ్చర్లకు చెందిన జక్కా చంద్రమోహన్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు డా. అరుణ్, మల్లేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యంగా జీవించండి


మాట్లాడుతున్న ఎంపీపీ

**కాకర్‌జాల్(నవాబ్‌పేట) :** గ్రామంలో ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యంగా జీవించాలని ఎంపీపీ శ్రీనయ్య సూచించారు. శనివారం మండల పరిధిలోని కాకర్‌జాల్‌లో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడతలో కాకర్‌జాల్ ఓఎస్‌డీ గ్రామంగా ఎంపికైందన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను జనవరి 31లోపు నిర్మించుకొని బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. మరుగుదొడ్డి నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపి వేస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అబ్దుల్‌అలీ, ఉపసర్పంచి హరినాయక్, ఎంపీడీవో సాయిలక్ష్మి, సీసీ కాంచన, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే :** తెరాస ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పాలాది రాంమోహన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, పేదలకు రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విఠల శ్రీనివాసులు, మండలపార్టీ అధ్యక్షుడు సామల నాగరాజు, నాయకులు బాబు, రమేష్‌జీ, మధు, చందు, ఆంజనేయులు, వెంకట్, మహేందర్, రవి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి

**మిడ్జిల్, న్యూస్‌టుడే :** తెరాస ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిందని జిల్లా భాజపా నాయకులు రాజేశ్వర్, తిరుపతి ఆరోపించారు. అర్హులందరికీ ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహశీల్దార్ పాండునాయక్‌కు మండల భాజపా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళితులకు మూడెకరాల భూమి, తండాలకు తారు రోడ్లు, పంచాయతీల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు గోపాల్, రమేష్, నాగరాజు, రాములు, తిరుపతినాయక్, శేఖర్, బాలస్వామి, జాఫర్, భాను, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికీ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మా క్లయింటు అయిన శ్రీ మంగళి బాలస్వామి S/o. రాములు, నివాసము: బాదేపల్లి గ్రామం, జడ్చర్ల మండలం గారు మరియు అతని సోదరుడు మంగళి ఆంజనేయులు కలిసి శ్రీ గౌరవ జాయింట్ కలెక్టర్, మహబూబ్‌నగర్ గారి కోర్టులో సర్వే నెం. 13 లోని విస్తీర్ణము 7 ఎకరాల 34 గుంటల భూమి, బాదేపల్లి గ్రామ శివారులో గల దానిపై సగభాగమునకు హక్కుదారులు అయి వుండి అప్పీలు దాఖలు చేసినారు. అట్టి కేసు నంబరు F2/I.A.7/2003 అట్టి కేసు కొన్ని కారణాల వల్ల మూసివేసినందున నా క్లయింటు శ్రీ బాలస్వామి ఆ కేసును రీస్టోర్ చేయుటకు గానూ తేది. 25/10/2017 నాడు పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఇట్టి కేసు శ్రీ జాయింట్ కలెక్టర్ మహబూబ్‌నగర్ గారి కోర్టులో పెండింగ్‌లో వున్నది. మా క్లయింటు తెలిపిన వివరాల ప్రకారము కొందరు వ్యక్తులు పై చూపిన భూమిపై నా క్లయింటు అనుమతి లేకుండా లావాదేవీలు క్రయవిక్రయాలు చేయుచున్నారని తెలిసినది. కావున సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన భూమిపై ఎలాంటి క్రయవిక్రయాలు చేయరాదని ఒకవేళ ఎవరైనా కొనుగోలు చేసినా, అమ్మినా తదుపరి నా క్లయింటు తీసుకొను అన్ని చట్టపరమైన చర్యలకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు
భవదీయులు
G రమేశ్ కుమార్ & T. శ్రీనివాసులు, అడ్వకేట్
షాద్‌నగర్, Cell No: 8522884966







# కొడంగల్

## నేడు వైద్య శిబిరం

**తాండూరు:** పట్టణంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఏడు రోజుల పాటు పొందే చికిత్స కోసం నామమాత్రంగా రూ. 50 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని విడుదల చేస్తున్న ఎంపీడీఓ, సంఘం నాయకులు

**దౌల్తాబాద్:** మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘాల కాలమానినిలను వేరువేరుగా ఆవిష్కరించారు. ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుభాష్‌రెడ్డి, బందెప్పలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యలపై అన్ని సంఘాల నాయకులు కలిసి పోరాడాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వీరన్న, రాములు, భీమప్ప, నాన్యానాయక్, రాజరత్నం, విజయ్‌కుమార్ ఉన్నారు.



కోస్గిలో...

**కోస్గి గ్రామీణం:** మండల విద్యావనరుల కేంద్రంలో పీఆర్‌టీయూ సంఘం నాయకులు శనివారం నూతన కాలమానిని ఆవిష్కరించారు. విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజలీదేవి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రమేష్, మధుసూదన్, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

## ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్



స్పీకర్ స్థానంలో విద్యార్థిని

**కోస్గి, న్యూస్‌టుడే:** దేశంలో జరుగుతున్న పరిణామాలపై, రాజకీయాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక వేద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులుగా, పార్లమెంట్ స్పీకర్‌గా వ్యవహరించారు. నోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ప్రజలపై పడిన భారం, దేశ సరిహద్దులో శత్రు దేశాల కదలికలు వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించగా... అధికార పక్షానికి చెందిన వారు తగు సమాధానాలు ఇచ్చిన తీరు ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ హరిశ్చంద్రారెడ్డి, ప్రిన్సిపల్ శారద రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిలిండర్ల అందజేత



ఎస్సీ వాడలో సిలిండర్లు అందజేస్తున్న నాయకులు

**కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని బిజ్జారం బావుల వద్ద లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను తెరాస నాయకుడు తుడుంశ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 15, 16 వార్డులకుగానూ 85 మంది లబ్ధిదారులకు సిలిండర్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో మొదటి విడతలో 23 మందికి అందజేశామని వివరించారు.

**కోస్గి గ్రామీణం:** పట్టణంలోని ఎస్సీ వాడలో శనివారం లబ్ధిదారులకు సిలిండర్లను తెరాస నాయకులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... చాన్నాళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు సిలిండర్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు హన్మంతు, కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చూడండి సమస్యలు... చూపండి పరిష్కారాలు

ఫోకస్

### వినియోగంలోకి తెస్తే మేలు



నిరుపయోగంగా ట్యాంకు

**బోగారం, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రామంలోని మినీట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తెస్తే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బోగారం గ్రామస్థులు అంటున్నారు. బోరుబావుల నుంచి వచ్చే నీరు వృథా కాకుండా ట్యాంకులను ఉపయోగించుకోవాలని అన్నారు. దీంతో విద్యుత్తు సరఫరా లేని సమయంలో ప్రజలు నీటిని వినియోగించుకుంటారని తెలిపారు. తద్వారా నీటి వృథాను కూడా అరికట్టవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే మినీ ట్యాంకులను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### కాలువలు నిర్మించండి



రోడ్డుపై పారుతున్న మురుగు

**పోలెపల్లి, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రామంలో సరియైన కాలువలు లేక మురుగు రోడ్లపైనే పారుతుందని పోలెపల్లి గ్రామస్థులు అంటున్నారు. రోడ్లపై మురుగు పారుతుండడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రధాన రహదారిలో రోడ్డు బురదలా మారడంతో కాలినడకన వెళ్లేందుకు మరింత ఇబ్బందుల పాలవుతున్నామని వాపోతున్నారు. అంతర్గత రహదారులపై మురుగు పారుతుండడంతో గుంతలు ఏర్పడుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని గ్రామ ప్రజలు విన్నవిస్తున్నారు.

### కాలినడక తప్పదా..



హన్మాన్‌పల్లి గ్రామానికి కాలినడకన వెళుతున్న మహిళ

**హన్మాన్‌పల్లి, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రామానికి వెళ్లే రోడ్లన్నీ అధ్వానంగా మారాయని, గత్యంతరం లేక ప్రజలు కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని హన్మాన్‌పల్లి గ్రామస్థులు వాపోతున్నారు. మట్టి రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రైవేటు వాహనదారులు సైతం రాకపోకలు జరిపేందుకు జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాకపోకలకు ఆటోలను ఆశ్రయిస్తున్నామని, అవి కూడా పూర్తిగా నిండే వరకు గంటల కొద్దీ వేచి ఉండాల్సి వస్తుందన్నారు. అంతేగాక ఆటోలో మోతాదుకు మించి ప్రయాణికులను తీసుకువెళతారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి గ్రామానికి ఉన్న మట్టిరోడ్లను బాగుచేయిస్తే సమస్య తీరుతుందని అంటున్నారు.

### ప్రమాదకరంగా స్తంభాలు



చెల్లాపూర్ గ్రామ సమీపంలో...

**దౌల్తాబాద్:** మండలంలోని చెల్లాపూర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారని, అవి ప్రమాదకరంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రం నుంచి చెల్లాపూర్ మీదుగా కోస్గి వరకు రెండు వరుసల తారు రహదారి నిర్మించారు. చెల్లాపూర్ పాఠశాల సమీపంలో మలుపు వద్ద విద్యుత్తు స్తంభాలు రోడ్డు పక్కనే ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని అంటున్నారు. రాత్రివేళలో నూతనంగా వచ్చే వాహనచోదకులు అవస్థలు పడుతున్నారని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు సమస్యను పరిశీలించి తగు విధంగా చర్యలు చేపట్టాలని వారు విన్నవిస్తున్నారు.

## పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలి



సమావేశంలో పాల్గొన్న గ్రామజ్యోతి కమిటీ సభ్యులు

**కొడంగల్ పట్టణం:** ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుని ఇంటింటికీ గౌరవగృహాలను నిర్మించుకోవాలని మాజీ వైస్ ఛైర్మన్ కృష్ణ తెలిపారు. మండలంలోని హస్నాబాద్ గ్రామంలో గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఇంటి పరిసరాల చుట్టూ మురుగు నిలువకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి రూ.కోట్లు ఖర్చుపెట్టి ప్రచారం చేస్తున్నా, గ్రామాలలో ప్రజలకు అవగాహన లేకపోవడంతో నేటికీ బహిరంగ మలవిసర్జనకే వెళుతున్నారని తెలిపారు. ప్రజల్లో మార్పు రాకపోతే ఈ పథకం విజయవంతం కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**తాగునీటికి ముందస్తు చర్యలు...**

**కొడంగల్ పట్టణం:** హస్నాబాద్ గ్రామ పంచాయతీలోని ప్రతి గ్రామంలో వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపడుతున్నామని మాజీ వైస్ ఛైర్మన్ కృష్ణ తెలిపారు. ఆలేడ్ గ్రామంలో కొన్ని రోజులుగా మరమ్మతులకు గురైన సింగిల్‌ఫేజ్ మోటార్లను బాగు చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో నీటి కష్టాలను తొలగించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన



రేనివట్లలో స్థలం పరిశీలిస్తున్న నాయకులు

**మద్దూరు, న్యూస్‌టుడే:** మండలంలోని రేనివట్లలో 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెరాస నాయకుడు సలీం తెలిపారు. ఈ మేరకు ఆయన ట్రాన్స్‌కో ఏడీఏ మల్లేశ్‌తో కలిసి రేనివట్లలో స్థలాన్ని పరిశీలించారు. ఉపకేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంత రైతులకు, గ్రామాలకు విద్యుత్తు సమస్య ఉండదని సలీం పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డిల సహకారంతో రేనివట్లకు ఉపకేంద్రం మంజూరైందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు జనార్దన్‌రెడ్డి, శివరాజ్, నజీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలు



పరిశీలిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య

**కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే:** విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శనివారం పట్టణంలోని బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన సైన్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల తయారీ కేంద్రాలు, వ్యవసాయ పొలంలో ఆధునిక యంత్రాలు పనిచేసే తీరు, సౌర విద్యుత్తు తయారీ, హరితహారం, మురుగు శుభ్రపరిచే విధానం వంటి అంశాలను విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజలీదేవి, ప్రిన్సిపల్ నర్సింరాజు, కోఆర్డినేటర్ రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు దేవేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీఓపై మంత్రికి ఫిర్యాదు

**కొడంగల్ పట్టణం:** పట్టణంలో ఎస్టీఓగా ఇన్‌ఛార్జిలను నియమిస్తుండటంతో వారు ప్రతిరోజు కార్యాలయానికి రాలేకపోతున్నారని విశ్రాంత ఉద్యోగులు మంత్రి మహేందర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు తాండూరు నుంచి ఎస్టీఓగా పూర్తిస్థాయి అధికారిగా వారం రోజుల వ్యవధిలో నియామకం చేస్తామని మంత్రి విశ్రాంత ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కొడంగల్ | పోలీస్ స్టేషన్ - 284233 | సీఐ కార్యాలయం - 284225 | తహసీల్దార్ కార్యాలయం - 284236 | వ్యవసాయ కార్యాలయం - 284722 | ఏస్టీవో కార్యాలయం - 284359 | విద్యుత్ కార్యాలయం - 284226 |
| | అవినీతి నిరోధక శాఖ: 9440446143 | | ఏంపీడీవో కార్యాలయం - 284227 | ఆటవీశాఖ కార్యాలయం - 284603 | సివిల్ ఆసుపత్రి - 284326 | ఐసీడీఏస్ కార్యాలయం - 284285 |
| కోస్గి | ఏంపీడీవో కార్యాలయం - 281153 | | తహసీల్దార్ కార్యాలయం - 281149 | విద్యుత్ కార్యాలయం - 281135 | పోలీస్ స్టేషన్ - 281133 | సివిల్ ఆసుపత్రి - 281134 |